జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | ఆదివారం 5 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :172 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:31 సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 10:24 । చంద్రాస్తమయం: 9:46 తిథి: బహుళ పంచమి ఉ. 9:47 వరకు, తదుపరి షష్ఠి నక్షత్రం: శతభిషం మ. 12:29 వరకు, తదుపరి పూర్వాభాద్ర యోగం: ఆయుష్మాన్ మ. 2:48 వరకు, తదుపరి సౌభాగ్యం, కరణం: తైతుల ఉ. 9:47 వరకు, తదుపరి గరజి రా. 9:38 వరకు, తదుపరి వణిజ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## మధ్యవర్తిత్వంలో పాకిస్థాన్‌తో పోలిక

- చైనా జర్నలిస్టుకు భారత రాయబారి గట్టి కౌంటర్
- పశ్చిమాసియా మధ్యవర్తిత్వంపై పాక్‌తో పోలికను తిరస్కరించిన భారత్
- రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను చూస్తేనే తేడా తెలుస్తుందన్న రాయబారి
- ఆ పోలిక అన్యాయమని చైనాలో స్పష్టం చేసిన విక్రమ్ దొరైస్వామి




## ట్రిపుల్ ఇంజిన్ సర్కార్

- ఓట్లు, సీట్లు, విరాళాల దొంగతనంలో నిమగ్నమైంది: జైరాం రమేశ్
- బీజేపీపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తీవ్ర విమర్శలు
- దేశంలో 'ఓటు చోరీ, సీట్ చోరీ, డొనేషన్ చోరీ' జరుగుతోందని ఆరోపణ
- రాజకీయ పక్షపాతంతో పనిచేస్తోంది
- ప్రస్తుతం దేశంలో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసం తీవ్రంగా క్షీణించింది

## కుప్పం ఆస్పత్రి ఆవరణలో

# చెత్తాచెదారం



- సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కుప్పం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సీఎం చంద్రబాబు
- సీటీ స్కాన్ సెంటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలపై ఆరా
- వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని ఆదేశం

**అమరావతి**

కుప్పం ఏరియా ఆసుపత్రిలో సీటీ స్కాన్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత సంజీవని ఎగ్జిబిషన్ స్టాల్‌ను సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వైద్య - మిగతా3లో

## తీవ్ర వేడికి భగభగమంటున్న అమెరికా..

- 250వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారీ వేడుకలకు సిద్ధమైన అమెరికా
- విపరీతమైన వేడి కారణంగా వేడుకలు రద్దు
- తీవ్రంగా ప్రభావితమవుతున్న విద్యుత్ వ్యవస్థ






## రైతులకు భారీ ఊరట

- వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..
- ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు!
- వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు
- రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు
- మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు చెక్
- రూ.10 లక్షల లోపు విలువైన భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100
- వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఎఫ్ఎంసీ తప్పనిసరి

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు తేదీలు ఖరారు

- అర్థవంతమైన చర్చలు జరుగుతాయని కేంద్రం ఆశాభావం
- జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- 25 రోజుల వ్యవధిలో మొత్తం 19 రోజులపాటు ఉభయసభల సమావేశాలు
- ప్రభుత్వ సిఫార్సుకు ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



## గ్లోబల్ చిప్ హబ్‌గా భారత్



- మేక్ ఇన్ ఇండియా తదుపరి దశ సెమీకండక్టర్లే
- గుజరాత్ సనంద్‌లో సీజీ సెమీ ఓఎస్ఏటీ ప్లాంట్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత్‌లోనే పూర్తి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్ నిర్మిస్తామని ప్రకటన
- గ్లోబల్ చిప్ హబ్‌గా భారత్‌ను తీర్చిదిద్దుతామని కీలక వ్యాఖ్యలు

### అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ప్రజలపై భారం పడకుండా చూశాం: మోదీ
- రాజస్థాన్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ ప్రారంభం
- రూ.1.06 లక్షల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- సంక్షోభ సమయంలో 40కి పైగా దేశాల నుంచి ఇంధన దిగుమతులు
- ప్రజలపై భారం తగ్గించేందుకు ఎక్సైజ్ సుంకం తగ్గింపు

3లో

## పాలకులు మారినా పాలసీలు

# మారకూడదు

- ప్రపంచస్థాయి కోచ్‌లను తీసుకొస్తాం: మంత్రి లోకేశ్
- కామన్ వెల్త్, ఆసియా క్రీడలకు ఎంపికైన ఎలైట్ ప్లేయర్స్‌తో మంత్రి లోకేశ్ డిన్నర్ మీట్
- రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి జేఎస్‌డబ్ల్యూ సంస్థ ముందుకొచ్చిందన్న లోకేశ్
- క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లను నియమిస్తామన్న లోకేశ్



**అమరావతి**

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ సంస్థ ముందుకు వచ్చిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం రాత్రి కామన్ వెల్త్, ఆసియా క్రీడలకు ఎంపికైన ఎలైట్ ప్లేయర్స్‌తో మంత్రి డిన్నర్ మీట్ నిర్వహించారు. అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని లోకేశ్ ఆకాంక్షించారు. ఏపీలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి క్రీడాకారులకు అందుతున్న ప్రోత్సాహంపై వాకబు చేశారు. గతంలో ఏపీలో మంచి కోచ్‌లు ఉండేవారని, 2019లో ప్రభుత్వం మారాక వారందరినీ తొలగించారని పలువురు - మిగతా3లో



## 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం!

- యూఏపీఏ కింద ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం
- వీరిలో 17 మంది పాక్ పౌరులు, ఆరుగురు భారతీయులు
- జాబితాలో జైష్, లష్కరే తోయిబా కీలక నేతలు
- ఉగ్రదాడులు, చొరబాట్లు, నిధుల సమీకరణ, నియామకాల ఆరోపణలు
- సుంజ్వాన్, నాగ్రోటా దాడులతో సంబంధాలున్నట్లు వెల్లడి

## శరవేగంగా పుష్కరాల పనులు

- రాజమహేంద్రవరంలో పుష్కరాల కోసం రూ.580 కోట్ల పనులకు అనుమతులుల
- వచ్చే ఏడాది నిర్వహించే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై నారాయణ సమీక్ష
- పుష్కరాల పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామన్న మంత్రి
- గోదావరి నది కాలుష్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్న మంత్రి



**రాజమహేంద్రవరం**

గోదావరి పుష్కరాల కోసం సీఎం చంద్రబాబు రూ.1500 కోట్లు మంజూరు చేశారని మంత్రి నారాయణ తెలిపారు. వీటిలో కేవలం రాజమహేంద్రవరంలో పుష్కరాల కోసమే రూ.580 కోట్ల పనులకు సీఎం అనుమతించారని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది నిర్వహించే గోదావరి పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లపై తూర్పుగోదావరి జిల్లా అధికారులతో మంత్రి నారాయణ సమీ క్షించారు. పుష్కరాల పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరిం చారు. పుష్కర పనులకు తొలి విడతగా నిధులను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గోదావరి నది కాలుష్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు. - మిగతా3లో

# అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

చురుకైన విధానాలు, విభిన్న ఇంధన వనరులు, బలమైన దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాల్లో ఒకదానిని భారత్ విజయవంతంగా అధిగమించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సరైన సమయంలో తీసుకున్న నిర్ణయాలతో దేశ ప్రజలపై కనీస భారం పడేలా చర్యలు చేపట్టామని చెప్పారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా నవభారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రలో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ–కమ్–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రిఫైనరీ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఆయన, రిమోట్ బటన్ నొక్కి ప్రాజెక్టును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాల్లో ఒకటి ఏర్పడిందని ప్రధాని పేర్కొన్నారు. అనేక దేశాలు ఇంధన కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని చెప్పారు. అయితే భారత్ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సరైన వ్యూహంతో ముందుకెళ్లిందని తెలిపారు.

**రూ.75 వేల కోట్లకు పైగా నష్టాలను!**

సంక్షోభానికి ముందు భారత్ సుమారు 25 నుంచి 26 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేదని మోదీ చెప్పారు. పరిస్థితులు మారిన తర్వాత దిగుమతుల కోసం 40కి పైగా దేశాలతో సంబంధాలను విస్తరించినట్లు తెలిపారు. భారత దౌత్య బలాన్ని సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా ఇంధన సంక్షోభం నుంచి దేశాన్ని బయటపడేశామని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడం వల్ల ఏప్రిల్ నుంచి జూన్ మధ్య చమురు సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నాయని ప్రధాని వెల్లడించారు. అయినప్పటికీ ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై మోపకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. లీటర్‌పై రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి సామాన్యులపై అదనపు భారం పడకుండా చూశామని వివరించారు. ఇంధన సంక్షోభ సమయంలో భారత్ విఫలమవుతుందని కొందరు భావించారని మోదీ విమర్శించారు. దేశంలో అనేక రకాల వదంతులు వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే వారి ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. భారత్ విఫలమవుతుందని అంచనాలు వేసిన వారు ఇప్పుడు నిరాశలో ఉన్నారని



వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ సామర్థ్యం కలిగిన దేశంగా భారత్ అవతరించిందని ప్రధాని తెలిపారు. ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళ్తోందని చెప్పారు. స్వాభిమానం నిలవాలంటే వ్యక్తి అయినా, దేశమైనా స్వావలంబన సాధించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

**ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను మార్చివేస్తుందని!**


పచ్‌పద్రలో ప్రారంభించిన గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ–కమ్–పెట్రోకెమికల్ కాంప్లెక్స్ దేశ ఇంధన రంగంలో చారిత్రక మైలురాయి అని ప్రధాని అభివర్ణించారు. రాజస్థాన్‌లో ఏర్పాటు చేసిన తొలి రిఫైనరీ కూడా ఇదేనని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ–కమ్–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లలో ఒకటిగా ఇది నిలుస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు పశ్చిమ రాజస్థాన్ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను మార్చివేస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు రాజస్థాన్ స్వావలంబన సాధించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యేవని ప్రధాని విమర్శించారు. శిలాఫలకాలు వేసిన తర్వాత ప్రాజెక్టులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచేవారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వాల పనితీరు అందుకు పూర్తి భిన్నంగా ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో బాధ్యత ముగిసిందని భావించకుండా వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తామని తెలిపారు. ఇటీవల రిఫైనరీ ప్రాజెక్టు ప్రాంతంలో జరిగిన ప్రమాదాన్ని ప్రస్తావించిన ప్రధాని, ఆ తర్వాత మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసిన కార్మికులు, అధికారులను అభినందించారు. ఎంత పెద్ద సవాలు ఎదురైనా నవభారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గదని వారు నిరూపించారని ప్రశంసించారు. పచ్‌పద్ర కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెట్రోకెమికల్స్, పట్టణ రవాణా, రైల్వేలు, జాతీయ రహదారులు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ పంపిణీ తదితర రంగాలకు ఈ ప్రాజెక్టులు సంబంధించినవి. వీటిలో రూ.13 వేల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న జైపూర్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్–2 కీలకంగా ఉంది. ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రాజస్థాన్ అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు మరింత వేగాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.

**సుమారు రూ.480 కోట్ల వ్యయంతో**

అంతకుముందు జోధ్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభించారు. సుమారు రూ.480 కోట్ల వ్యయంతో ఈ టెర్మినల్‌ను నిర్మించారు. 23 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనం ద్వారా ఏడాదికి 20 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించవచ్చు. రాజస్థాన్ సంప్రదాయ కళాకృతులు, ఆధునిక సదుపాయాల మేళవింపుగా టెర్మినల్‌ను తీర్చిదిద్దారు. దీనివల్ల మార్వార్ ప్రాంతంలో పర్యటకం, వాణిజ్యం, ఉపాధికి కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రాంతీయ వాయు మార్గాల అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచేందుకు 'సవరించిన ఉడాన్ పథకాన్ని' కూడా ప్రధాని ప్రారంభించారు. రాబోయే పదేళ్ల కోసం ఈ పథకం కింద రూ.28,840 కోట్లను కేటాయించారు. కొత్తగా 100 ఎయిర్‌డ్రోమ్‌లు, 200 హెలిప్యాడ్‌లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజస్థాన్ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన సుమారు 54 వేల మందికి నియామక పత్రాలు అందించినట్లు ప్రధాని తెలిపారు. వారికి అభినందనలు తెలియజేశారు. రాజస్థాన్ ప్రజలకు తాను రుణపడి ఉన్నానని పేర్కొన్న మోదీ.. ఆ రాష్ట్రంలోని ప్రతి అణువు స్వాభిమానం ప్రాధాన్యాన్ని నేర్పిందని చెప్పారు. స్వావలంబనతోనే స్వాభిమానాన్ని నిలబెట్టుకోవచ్చని, కొత్త ప్రాజెక్టులతో రాజస్థాన్‌తో పాటు దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు తేదీలు ఖరారు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు ఉభయసభల సమావేశాలు నిర్వహించనున్నారు. మొత్తం 25 రోజుల వ్యవధిలో 19 రోజులపాటు సభా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పార్లమెంట్ ఉభయసభల సమావేశాలకు ఆమోదం తెలిపారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం ఆ విషయాన్ని వెల్లడించారు. వర్షాకాల సమావేశాల తేదీలను కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు 2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. జులై 20న ప్రారంభమయ్యే సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగుతాయని తెలిపారు. జాతీయ ప్రాధాన్యం కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, సంభాషణలు, నిర్ణయాలకు ఈ సమావేశాలు వేదికగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి పార్లమెంట్ సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారిగా ఉభయసభలు సమావేశం కానున్నాయి. బంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో అధికార భారతీయ జనతా పార్టీ విజయాలు సాధించిన నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలపై ఆసక్తి నెలకొంది. మారిన రాజకీయ సమీకరణాల ప్రభావం ఉభయసభల కార్యకలాపాలపై కనిపించే అవకాశం ఉంది. తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) పార్టీల్లో చోటుచేసుకున్న పరిణామాలు సైతం వర్షాకాల సమావేశాల్లో చర్చనీయాంశంగా మారనున్నాయి. తమను ప్రత్యేక గ్రూపులుగా గుర్తించాలని కోరుతూ 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, ఆరుగురు శివసేన (యూబీటీ) ఎంపీలు చేసిన విజ్ఞప్తులపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీంతో స్పీకర్ తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు రాజ్యసభలోనూ రాజకీయ సమీకరణాలు మారాయి. కొత్తగా



ఎన్నికైన, తిరిగి ఎన్నికైన ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికార ఎన్డీయేకు సంఖ్యాబలం మరింత అనుకూలంగా మారింది. రాజ్యసభకు చెందిన ముగ్గురు తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీలు రాజీనామా చేయడంతో ఆయా స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. వీటి ఫలితాలతో ఎగువ సభలో బీజేపీ మరింత బలం పెంచుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

ఈసారి వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ బిల్లును పరిశీలిస్తున్న జేపీసీ జూలై 17న సమావేశమై తన నివేదికను ఆమోదించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అనంతరం నివేదికను పార్లమెంట్ పరిశీలనకు సమర్పించనున్నారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రులు అరెస్టై వరుసగా 30 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే వారిని పదవి నుంచి స్వయంచాలకంగా తొలగించాలనే ప్రతిపాదన ఈ బిల్లులో ఉన్నట్లు సమాచారం. ఈ నిబంధనపై ఇప్పటికే తీవ్ర రాజకీయ చర్చ జరుగుతోంది.

ప్రజాప్రతినిధులు, ఉన్నత పదవుల్లో ఉన్నవారి జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఈ నిబంధన ఉపయోగపడుతుందని బిల్లుకు మద్దతు ఇస్తున్నవారు చెబుతున్నారు. అయితే రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దీనిని ఉపయోగించుకునే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేయడం ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరిచే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో వివాదాస్పద నిబంధనను పూర్తిగా తొలగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ఉద్దేశపూర్వక కేసుల నుంచి రక్షణ కల్పించేలా కొన్ని భద్రతా చర్యలను జేపీసీ తన నివేదికలో సూచించే అవకాశం ఉన్నట్లు సమాచారం. జులై 17న జరిగే సమావేశంలో నివేదికకు తుది రూపం ఇచ్చి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఎదురైన పరిణామాల నేపథ్యంలో అధికార ఎన్డీయే ఈసారి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపునకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు గత సమావేశాల్లో దిగువ సభలో ఆమోదం పొందలేదు. దీంతో బిల్లులో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను ఒకే విధంగా 50 శాతం పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ అంశం కీలకంగా మారింది. మరోవైపు ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైనికుల ప్రాణనష్టానికి సంబంధించిన అంశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సభను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వ్యవహారంలో ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన చర్యలు చేపట్టాలనే డిమాండ్‌ను వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షం ప్రస్తావించే అవకాశం ఉంది.

# 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం!

పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 23 మందిని చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద ఉగ్రవాదులుగా కేంద్రం ప్రకటించింది. వీరిలో జైష్–ఎ–మహ్మద్ (జేఈఎం), లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)తో పాటు వాటి అనుబంధ సంస్థలకు చెందిన కీలక నేతలు ఉన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఉగ్రదాడులు, ఉగ్రవాదుల నియామకం, నిధుల సమీకరణ, ఆయుధాల అక్రమ రవాణా, సరిహద్దు చొరబాట్లు, ఉగ్ర సంస్థలకు సహకారం వంటి కార్యకలాపాల్లో వీరు పాల్గొంటున్నట్లు పేర్కొంది. ఈ 23 మందిలో 17 మంది పాకిస్థాన్ పౌరులు, ఆరుగురు భారతీయులు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) నుంచి ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని కేంద్రం తెలిపింది. ఈ జాబితాలో జైష్‌కు చెందిన మసూద్ ఇల్యాస్ కశ్మీరీ, మొహమ్మద్ ముసద్దిక్, ముఫ్తీ మహ్మద్ అస్గర్ ఖాన్, అబ్దుల్లా జెహాదీ వంటి కీలక నేతలు ఉన్నారు. వీరు ఉగ్రవాదుల శిక్షణ, నియామకం, భారత్‌లోకి చొరబాట్లు, దాడుల ప్రణాళికలో కీలక పాత్ర పోషించినట్లు కేంద్రం ఆరోపించింది. 2022 సుంజ్వాన్ దాడి, 2016 నాగ్రోటా



ఆర్మీ క్యాంప్‌పై దాడులతోనూ వీరికి సంబంధాలు ఉన్నట్లు పేర్కొంది. లష్కరే తోయిబాకు చెందిన ఫిర్దౌస్ అహ్మద్ భట్, హరూన్ రషీద్ గనాయ్ తో పాటు మరికొందరినీ ఉగ్రవాదుల జాబితాలో చేర్చారు. వీరు ఆయుధాల సరఫరా, యువతను ఉగ్రవాదంలోకి ఆకర్షించడం, దాడులకు అవసరమైన లాజిస్టిక్ సహాయం అందించినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో యూఏపీఏ సవరణల తర్వాత ఉగ్ర సంస్థలతో పాటు వ్యక్తులను కూడా నేరుగా ఉగ్రవాదులుగా ప్రకటించే అధికారం కేంద్రానికి లభించింది. అదే అధికారాన్ని వినియోగిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## గ్లోబల్ చిప్ హబ్‌గా భారత్

భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటు చేసిన జ+ సెమీ అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెమీ కండక్టర్ రంగం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో తదుపరి దశ (నెక్స్ట్ ఫేజ్) అని పేర్కొన్నారు. దేశంలో పూర్తి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్‌ను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ గుజరాత్ ప్లాంట్‌లో ప్రతి ఏడాది 20 కోట్ల చిప్‌ల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సంస్థ త్వరలోనే చేరుకుంటుందనే పూర్తి విశ్వాసం తనకు ఉందన్నారు. 'సెమికాన్ ఇండియా కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోంది. స్టెప్ బై స్టెప్.. బ్రిక్ బై బ్రిక్.. ఇప్పుడు చిప్ బై చిప్‌గా భారత్ ముందుకు సాగుతోంది. దేశంలో ఏడాదికి 50 కోట్ల చిప్‌ల ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా త్వరలోనే సాధిస్తామని నమ్ముతున్నాను' అని మోదీ అన్నారు.

**ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా భారత్**

ఈ సందర్భంగా గత పదేళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రధాని వివరించారు. ప్రపంచంలోనే భారత్ ఇప్పుడు రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా నిలిచిందన్నారు. మొబైల్ ఎగుమతుల్లో కూడా రెండో స్థానంలో ఉందని, 2014తో పోలిస్తే దేశీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి దాదాపు 7 రెట్లు పెరిగిందన్నారు. ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు సుమారు 11 రెట్లు పెరిగినట్లు తెలిపారు.

**ఫినిష్డ్ ప్రొడక్ట్స్ నుంచి సెమీకండక్టర్ల వరకు**

సెమీ కండక్టర్ రంగంలో ఈ అభివృద్ధి ఒక్కరోజులో సాధ్యపడలేదని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత పదేళ్లుగా ఎలక్ట్రానిక్స్ రంగంలో చేపట్టిన సంస్కరణల ఫలితమే నేటి విజయం అని పేర్కొన్నారు. 'ముందుగా ఫినిష్డ్ ప్రొడక్ట్స్.. తర్వాత కాంపోనెంట్స్.. ఇప్పుడు సెమీకండక్టర్ల దశకు చేరుకున్నాం. అంటే పూర్తి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్ భారత్‌లోనే ఏర్పడుతుంది. అది నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇదే రోడ్ మ్యాప్. ఇదే మేక్ ఇన్ ఇండియా తదుపరి దశ' అని మోదీ అన్నారు. ఐదేళ్ల కిందటే భారత్‌ను ప్రపంచ సెమీ కండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించామని ప్రధాని గుర్తు చేశారు.

**చిప్ ప్యాకేజింగ్ ఉత్పత్తి ప్రారంభం కావడం చరిత్రాత్మక ఘట్టం: మోదీ**

డిజైన్ ఇన్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా మంత్రంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, దేశంలోని మూడో సెమీ కండక్టర్ ప్లాంట్‌లో ఇప్పుడు వాణిజ్య పరంగా చిప్ ప్యాకేజింగ్ ప్రారంభం కావడం కీలక మైలురాయి, చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఈ ప్లాంట్‌కు 2024లో తాను శంకుస్థాపన చేశానని, 2025 ఆగస్టులో టెస్టింగ్ చిప్ పనులు ప్రారంభమయ్యాయని చెప్పిన మోదీ ఇప్పుడు పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని వ్యాఖ్యానించారు. శంకుస్థాపన నుంచి ఉత్పత్తి దశకు చేరుకోవడం వెనుక సంస్థ బృందం, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కృషి ఎంతో ఉందని వారిని అభినందించారు.

**భారత్– జపాన్– థాయిలాండ్ భాగస్వామ్యానికి నిదర్శనం**

గుజరాత్‌లోని ఈ జ+ సెమీ ప్లాంట్ కేవలం వ్యాపార కేంద్రం మాత్రమే కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్, జపాన్, థాయిలాండ్ దేశాల పరిశ్రమల మధ్య ఏర్పడిన సాంకేతిక సహకారం, పరస్పర విశ్వాసం, భాగస్వామ్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ భాగస్వామ్యం భారత సెమీకండక్టర్ రంగానికి మరింత ఊతం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక భారత్‌లో సెమీ కండక్టర్ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ఎలక్ట్రానిక్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం కూడా లక్ష్యంగా ఉంది. ఇంకా దీని ద్వారా గ్లోబల్ చిప్ సప్లై చైన్‌లో భారత్ కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుతుందని భావిస్తున్నారు.

## మధ్యవర్తిత్వంలో పాకిస్థాన్‌తో పోలిక

పశ్చిమాసియా వివాదంలో మధ్యవర్తిత్వానికి సంబంధించి భారత్‌ను పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదని, అది అత్యంత అహేతుకమైన పోలిక అని చైనాలోని భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి స్పష్టం చేశారు. ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకునే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. శనివారం బీజింగ్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 14వ ప్రపంచ శాంతి ఫోరంలో విక్రమ్ దొరైస్వామి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓ చైనా జర్నలిస్టు, పశ్చిమాసియాలో ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతల నెలకొన్న తరుణంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తోందని, ఈ విషయంలో భారత్ పాత్ర ఏమిటని ప్రశ్నించారు. దీనికి దొరైస్వామి సూటిగా సమాధానమిచ్చారు. "భారత్‌ను పాకిస్థాన్‌తో పోల్చడం కొంత అన్యాయమైన విషయం. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను పరిశీలిస్తేనే మీకు వాస్తవాలు అర్థమవుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వ్యవస్థలో ఏ దేశం ఎలాంటి పాత్ర పోషిస్తోందన్న అంశం ఆధారంగానే వాటిని అంచనా వేయాలని సూచించారు. పశ్చిమాసియా వివాదంలో ఇప్పటికే పలు దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయని, ఈ రద్దీలో తాము చేరడం వల్ల ప్రత్యేకంగా ప్రయోజనం ఏమీ ఉండదని దొరైస్వామి అభిప్రాయపడ్డారు. గతంలో భారత్ ఇటువంటి పాత్రలు పోషించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దీనివల్ల ఆశించిన ఫలితంఉండదని స్పష్టం చేశారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్ వంటి అంతర్జాతీయ సంక్షోభాల పరిష్కారంలో చైనా కూడా మధ్యవర్తిత్వానికి చొరవ చూపలేదన్న విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తుచేశారు. అగ్ర దేశాలు తమ వ్యూహాత్మక ప్రయోజనాలకు అనుగుణంగానే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటాయని ఆయన వివరించారు.

## ట్రిపుల్ ఇంజిన్ సర్కార్

బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో "ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం" పేరుతో పాలన సాగుతున్నప్పటికీ, వాస్తవానికి "ఓటు చోరీ, సీటు చోరీ, డొనేషన్ చోరీ" జరుగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించిన ఆయన, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన "ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తమకు ఉన్న ఆందోళనలను తెలియజేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ పంపినట్లు జైరాం రమేశ్? తెలిపారు. ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని ఆయన వ్యాఖ్యానించారు.

"ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి మాకు ఉన్న నిర్దిష్ట ఆందోళనలను ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లాం. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించడం లేదు. రాజకీయ పక్షపాతంతో పనిచేస్తోంది. ప్రస్తుతం దేశంలో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసం తీవ్రంగా క్షీణించింది. దేశంలో నేడు ఓట్ల దొంగతనం, సీట్ల దొంగతనం జరుగుతున్నాయి. ప్రజలు ఒకప్పుడు ఎన్నికల వ్యవస్థపై ఉంచిన విశ్వాసం ఇప్పుడు దెబ్బతింది. ఎన్నికల ఫలితాలు ముందే నిర్ణయిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోంది. ఎన్నికల ఫలితాలు ముందే నిర్ణయిస్తే ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటి" దేశ రాజ్యాంగం, ఎన్నికల వ్యవస్థపై దాడి జరుగుతోందని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అంశంపై న్యాయవ్యవస్థ జోక్యం అవసరమని పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను కూడా జైరాం రమేశ్ లక్ష్యంగా చేసుకుని, ఆయన తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తోందని ఆరోపించారు. బంగాల్, బిహార్, మహారాష్ట్ర, హరియాణా రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు దీనికి నిదర్శనమని అన్నారు. "జ్ఞానేశ్ కుమార్ కపటత్వంతో వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగ సంస్థలా కాకుండా, కేంద్ర హోంమంత్రి, ప్రధానమంత్రి ఆదేశాల మేరకు పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది" అని జైరాం విమర్శించారు. అంతేకాకుండా అయోధ్యలోని రామమందిరంలోని విరాళాల వ్యవహారాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. అక్కడ కూడా విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వస్తున్నాయని పేర్కొంటూ, "ఇది ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం. ఇక్కడ ఓట్ల దొంగతనం, సీట్ల దొంగతనం, విరాళాల దొంగతనం జరుగుతున్నాయి" అని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ, ఇతర ఎన్నికల అంశాలపై ఉమ్మడి కార్యాచరణ కోసం ఇండియా కూటమి ఇటీవల సమావేశమైంది. కాంగ్రెస్, డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు మొత్తం 23 రాజకీయ పార్టీలు ఈ అంశంపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. అనంతరం తమ ఆందోళనలను వివరిస్తూ భారత ప్రధాన న్యాయమూర్తికి సంయుక్త లేఖ పంపాయి. ఈ విషయాన్ని జైరాం రమేశ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

# రైతులకు భారీ ఊరట

ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామమాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించిన సర్కార్, తాజాగా మరో కీలక ముందడుగు వేసింది. వారసత్వ ఆస్తుల పంపకాల దస్తావేజు రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే, ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ (రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పిడి) జరిగేలా కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ నిర్ణయంతో భూయజమానులు మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు తప్పనున్నాయి.

**పాత పద్ధతికి స్వస్తి.. కొత్త విధానం ఇలా**

ఇంతకుముందు, కుటుంబ పెద్ద మరణానంతరం వారసులు తమ పేర్ల మీదకు భూమిని మార్చుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ఎంసీ) కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత రెవెన్యూ అధికారులను ఆశ్రయించి మ్యుటేషన్ చేయించుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో పాటు, రైతులకు శ్రమ, ఖర్చుతో కూడుకున్నదిగా ఉండేది. తాజా విధానం ప్రకారం, కుటుంబ సభ్యులు తమ మధ్య ఆస్తులను పంచుకుంటూ రాసుకున్న పంపకాల దస్తావేజును సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన వెంటనే, ఆ సమాచారం ఆన్‌లైన్‌లో రెవెన్యూ శాఖకు చేరుతుంది. దీని ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లను నమోదు చేసే 'ఆటో-మ్యుటేషన్' ప్రక్రియ పూర్తవుతుంది. దీంతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఏకకాలంలో జరిగిపోతాయి.

**వీలునామా లేకపోతే ఎఫ్ఎంసీ తప్పనిసరి**




అయితే, ఈ ప్రక్రియలో ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. కుటుంబ పెద్ద (తాత, తండ్రి లేదా తల్లి) ఎలాంటి వీలునామా రాయకుండా మరణిస్తే, వారసులు ఆస్తి పంపకాల దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసే సమయంలో తప్పనిసరిగా ఎఫ్ఎంసీ సమర్పించాల్సి ఉంటుంది. వీలునామా ఉంటే ఈ నిబంధన వర్తించదు. గతంలో ఏపీ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రూ. 10 లక్షల లోపు విలువైన వ్యవసాయ భూమికి కేవలం రూ. 100 స్టాంప్ డ్యూటీగా, రూ. 10 లక్షలు దాటితే రూ. 1,000గా నిర్ణయించింది. ఇప్పుడు రిజిస్ట్రేషన్‌ను మ్యుటేషన్‌తో అనుసంధానించడం వల్ల రైతులకు పూర్తిస్థాయిలో హక్కులు వేగంగా లభిస్తాయి. పట్టాదారు పాస్‌పుస్తకాలు సకాలంలో చేతికి అందడంతో పాటు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు పొందడం కూడా సులభతరం అవుతుంది. ఈ సమీకృత విధానం పరిపాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు, రైతులకు భరోసా కల్పిస్తుందని అధికారులు చెబుతున్నారు

# వైసీపీ బలమైన స్థానాలే టార్గెట్...

**విశాఖపట్టణం :** అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ పోటీ రోజురోజుకు మరింత ఆసక్తికరంగా మారుతోంది. ముఖ్యంగా వచ్చే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి పార్టీ తమ బలహీన, బలమైన ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన నియోజకవర్గంగా భావించే అరకు ఇప్పుడు జనసేన పార్టీ వ్యూహాల్లో కీలక స్థానం సంపాదించిందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.అరకు ప్రాంతంలో గత కొన్నేళ్లుగా వైసీపీకి బలమైన మద్దతు ఉంది. గిరిజన ఓటర్లలో ఆ పార్టీకి మంచి పట్టుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు అదే ప్రాంతంలో తన బలాన్ని పెంచుకో వాలని జనసేన భావిస్తున్నట్లు సమాచారం. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ఆ పార్టీ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అరకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం పొందుతోంది. కూటమి రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి నియోజకవర్గంలో బలమైన నిర్మాణం అవసరమని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అందుకే స్థానిక కార్యకర్తలను మరింత చురుకుగా పనిచేయాలని సూచనలు ఇస్తున్నారని చెబుతున్నారుఅరకు పార్లమెంట్ పరిధిలో గిరిజన సమస్యలు, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాలు ఎప్పుడూ ప్రధాన చర్చగా ఉంటాయి. ఈ సమస్యల పరిష్కారంపై ప్రజల్లో విశ్వాసం కల్పించగలిగితే రాజకీయంగా ప్రయోజనం ఉంటుందని జనసేన అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా తమ ప్రభావాన్ని పెంచుకోవాలని పార్టీ ప్రయత్నాలు చేస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఇక వైసీపీ కూడా తన బలమైన ఓటు



బ్యాంకును నిలబెట్టుకోవడానికి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో లభించిన మద్దతును కొనసాగించేందుకు స్థానిక నాయకులు ప్రజలతో మరింత మమేకం అవుతున్నారని సమాచారం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా తమ ఆధిక్యాన్ని కొనసాగించాలని ఆ పార్టీ ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రానున్న ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అరకు రాజకీయాలు మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలతో పాటు కూటమి వ్యూహాలు కూడా ఈ ప్రాంత ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తే అరకు నియోజకవర్గంలో పోటీ గతంతో పోలిస్తే మరింత ఉత్కంఠభరితంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణాలు, ఎన్నికల నాటికి మారే రాజకీయ పరిస్థితులు కూడా ఫలితాలపై ప్రభావం చూపే అంశాలుగా ఉంటాయి. అందుకే ఇప్పటి నుంచే అన్ని పార్టీలు తమ తమ వ్యూహాలను అమలు చేస్తూ ప్రజల్లో పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అరకు వంటి కీలక ప్రాంతాల్లో రాజకీయ పోటీ మరింత ఆసక్తికరంగా మారుతుండటంతో రానున్న రోజుల్లో అక్కడి పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కూడా ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# హోమ్ మంత్రిగారి మౌనమెందుకో...

**విజయవాడ :** ఏపీ హోం మినిస్టర్ వంగలపూడి అనిత యమా యాక్టివ్‌గా ఉంటారు. పొలిటికల్ ప్రత్యర్థులపై ఓ రేంజ్‌లో విరుచుకుపడుతుంటారు. ప్రతిపక్ష నేత జగన్‌ను ఉద్దేశించి పులివెందుల ఎమ్మెల్యే అని సెటైరికల్‌గా మాట్లాడ్డం ఆమెతోనే మొదలైందని చెప్పుకుంటాయి రాజకీయవర్గాలు. అంతవరకు సరే.. రాజకీయ వ్యవహారాల్లో ఎవరి లెక్కలు వారికి ఉంటాయి. కానీ, మంత్రి హోదాలో ఉండి సంబంధింత శాఖ వ్యవహారాల గురించి పట్టించుకోకుండా అనిత కేవలం పొలిటికల్ స్టేట్‌మెంట్స్‌కే పరిమితం అవుతున్నారా అన్నది చాలా మందికి వస్తున్న లేటెస్ట్ డౌట్.ఎందుకంటే.. రాష్ట్రాన్ని కుదిపేసిన సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసుపై హోం మినిస్టర్ సక్రమంగా స్పందించలేదన్నది రాజకీయవర్గాల విస్తృతాభిప్రాయం. ఆ వ్యవహారానికి సంబంధించి ఇప్పటివరకు ఒకే ఒక్కసారి స్పందించారామె. అదీ కూడా కేవలం ఐదు సెకన్ల రియాక్షన్. సాధారణంగా పొలిటికల్ స్టేట్‌మెంట్స్ విషయంలో అనర్గళంగా మాట్లాడే అనిత అత్యంత కీలకమైన కేసు విషయంలో కేవలం ఐదు సెకన్లకే ఎందుకు పరిమితం అయ్యారన్నది బిగ్ క్వశ్చన్. రాష్ట్ర హోం మంత్రిగా అంత సీరియస్ సమస్య మీద సరిగా స్పందించకపోవడంపై వివిధ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయట.కస్టోడియల్ డెత్ కేసు విషయంలో ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ మంత్రే మాట్లాడ్డం లేదా? లేక స్పందించవద్దని ఆమెకు ఆదేశాలున్నాయా అన్న చర్చలు సైతం పెరుగుతున్నాయి. ఇదే విషయాన్ని విపక్షాలు సైతం నిలదీస్తున్నాయి. అత్యంత ముఖ్యమైన కేసు విషంలో హోం మంత్రి స్పందన అత్యంత పేలవంగా ఉండటం ఏంటి? హోం మంత్రి నోరు కట్టేస్తోంది



ఎవరో తేల్చాలంటూ డిమాండ్ చేస్తున్నారు ప్రతిపక్ష నాయకులు. ఈ కేసుకు సంబంధించి హోం మంత్రి రియాక్షన్‌పై రాజకీయవర్గాలతో పాటు సామాన్యుల్లో సైతం రకరకాల డౌట్స్ పెరుగుతున్నాయట.రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రి ఒకరు హోం మినిస్టర్ మేకప్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే.. అంతా ఖండించారు. అలాంటిది ఒక ప్రాణం విషయంలో ఆ స్థాయి స్పందన లేకపోవడం ఏంటన్న మాటలు వినిపిస్తున్నాయి. పై నుంచి వచ్చిన ఆదేశాలతోనే అనిత అలా వ్యవహరిస్తున్నారా అన్న సందేహాలు చాలామందిలో వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో సంబంధిత మంత్రికంటే ఎక్కువగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించారు. అయినాసరే ఆమె నుంచి నో రియాక్షన్ అంటే? దీన్నెలా అర్థం చేసుకోవాలంటూ క్వశ్చన్ మార్క్ ఫేస్ పెడుతున్నారు పరిశీలకులు. ఇదే సమయంలో చాలామంది ఇప్పుడు డిప్యూటీ సీఎం వ్యాఖ్యలను కోట్ చేస్తున్నారట. నేనే హోమ్ మంత్రి అయిఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేదని పవన్ వ్యాఖ్యానించడం..అనిత విషయంలో సరిగ్గా సరిపోతుందా అనే చర్చలు సైతం నడుస్తున్నాయి. పవన్‌కళ్యాణ్ ఏ ఉద్దేశ్యంతో అలాంటి వ్యాఖ్యలు చేశారోగానీ.. వాతావరణం మాత్రం అలాగే కనిపిస్తోందని అభిప్రాయపడుతున్నారు కొందరు.కారణం ఏదైనాసరే.. రాష్ట్రంలో ఇంత పెద్ద ఘటన జరిగితే హోమ్ మంత్రి నోరు మెదపక పోవడం మాత్రం తీవ్ర చర్చనీయాంశం అయింది

## కుప్పం ఆస్పత్రి ఆవరణలో చెత్తాచెదారం

-మొదటిపేజీ తరువాయి

సేవలపై సీఎం ఆరా తీశారు. హాస్పిటల్ ఆవరణలో చెత్తాచెదారం, వ్యర్థాలు ఉండటంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఎందుకిలా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై అసహనం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా వ్యర్థాలు క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 2వ రోజు పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పర్యటన సాగుతోంది. స్థానికులు, పార్టీ అభిమానులు ముఖ్యమంత్రిని కలిసేందుకు భారీగా తరలి వచ్చారు. ఈ క్రమంలో ప్రజల వద్దకు వెళ్లిన సీఎం, వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. స్థానికులతో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమ నియోజకవర్గ, వ్యక్తిగత సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేశారు. అర్జీలను స్వీకరించిన సీఎం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**నెట్ జీరో మోడల్ గృహాలు సందర్శన**

అనంతరం చంద్రబాబు నలగంపల్లె గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వినూత్నంగా నెట్ జీరో విధానాన్ని అవలంబిస్తోన్న ఇళ్లను సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. పర్యావరణహితంగా రూపుదిద్దుకున్న ఈ ఇళ్లలోని రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ, ఇండక్షన్ కుక్‌టాప్ వినియోగం, టెర్రస్ గార్డెనింగ్, వర్షపునీటి సంరక్షణ వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**సోలార్ విద్యుత్ వినియోగంపై ఆరా**

గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి పర్యావరణహిత పద్ధతులను పాటించడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. నలగంపల్లిలోని ఓ గ్రామస్థుడి ఇంటికి ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లారు. ఆ కుటుంబ సభ్యులతో సీఎం ముచ్చటించారు. అదే విధంగా సోలార్ విద్యుత్ వినియోగంపై ఆరా తీశారు. ఇంటిపై ఎన్ని ప్యానెళ్లు పెట్టారు సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ మీ ఇంటి అవసరాలకు సరిపోతుందా? బిల్లులు ఏమైనా తగ్గాయా? అంటూ వివరాలు అడిగి సీఎం తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తమ ఇంటికి రావడం, స్వయంగా వివరాలు అడగడంతో ఆ కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

**త్వరలో కుప్పంలో బంగారం ఉత్పత్తి చేస్తాం**

రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇందులో ప్రైవేటు రంగం వాటా రూ.60 వేల కోట్లు కాగా ప్రభుత్వం రూ.40 వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటించిన చంద్రబాబు రూ.117 కోట్లతో అధునాతన బస్‌స్టేషన్, డిపో నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కుప్పం చరిత్ర మార్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు స్వర్ణ కుప్పానికి నాంది పలుకుతాయన్నారు. "ఇతర ప్రాంతం నుంచి ఇక్కడికి ఉద్యోగాల కోసం రావాలి. కుప్పం నుంచి మరోచోటకు వెళ్లే పరిస్థితులు రాకూడదు. రూ.9,320 కోట్లతో 30 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం. వందల మంది పౌల్ట్రీ రైతులకు చేయూతనిస్తాం. నియోజకవర్గం నుంచి పారిశ్రామికవేత్తలుగా మారేందుకు నాంది పలుకుదాం. అడిడాస్ పరిశ్రమ ద్వారా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్, పౌల్ట్రీ పరిశ్రమలు వచ్చాయి. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి స్థాయికి కుప్పం చేరుతుంది. డ్వాక్రా సంఘాల ద్వారా గడ్డి పెంచి కమ్యూనిటీ ఫోరమ్‌ల ద్వారా సరఫరా చేస్తాం. కుప్పం నియోజకవర్గం ఆర్టికల్చర్ హబ్‌గా తయారు కావాలి. వాణిజ్య, కూరగాయ పంటల ద్వారా మంచి ఆదాయం వస్తుంది." - సీఎం చంద్రబాబు

## పాలకులు మారినా పాలసీలు మారకూడదు

-మొదటిపేజీ తరువాయి

క్రీడాకారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పాలకులు మారినా పాలసీలు మారకూడదన్న లోకేశ్ క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లను నియమిస్తామన్నారు.

**అథ్లెట్ల శిక్షణ కోసం రూ.2.23 కోట్లు విడుదల**

రాష్ట్రంలో స్పోర్ట్స్ ట్రైనింగ్ అండ్ ఎడ్యుకేషన్ పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చెప్పారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించి విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఆసియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్, పారా కామన్ వెల్త్ గేమ్స్‌కు ఎంపికైన 18 మంది అథ్లెట్ల శిక్షణ కోసం ప్రభుత్వం రూ.2.23 కోట్లు విడుదల చేసిందని లోకేశ్ అన్నారు. క్రీడాకారుల మరింత సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయి మెడల్స్ సాధించి రాష్ట్రాన్ని ప్రపంచ క్రీడాపటంలో నిలపాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

**పాలకులు మారినా పాలసీలు మారకూడదు**

ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం మంచి కోచ్‌లను తొలగించిందని తెలిపారు. గతంలో గుంటూరులో విదేశీ కోచ్‌లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన లోకేశ్ పాలకులు మారినా పాలసీలు మారకూడదని అన్నారు. 'క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు ప్రపంచస్థాయి కోచ్‌లను రాష్ట్రానికి తీసుకొస్తామన్నారు. అత్యుత్తమ క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు జేఎస్‌డబ్ల్యూ సంస్థ అంగీకారం తెలిపిందని వెల్లడించారు. స్పోర్ట్స్ ట్రైనింగ్ అండ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ సమావేశంలో పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్ (బ్యాడ్మింటన్), జ్యోతిక శ్రీ, వెంకటరామిరెడ్డి, ఆర్.స్వాతి, భవానీ యాదవ్, కుసుమ రావాడ, రష్మి, మల్లల అనూష, శిరీష, కుంజా రజిత (అథ్లెటిక్స్), గణేష్ మణిరత్నం, యుక్తశ్రీ (ఆర్చరీ), తీర్థసామదేవ్ (స్విమ్మింగ్), భవానీ కార్తీక్ (పారా స్విమ్మింగ్) పాల్గొన్నారు.

## శరవేగంగా పుష్కరాల పనులు

-మొదటిపేజీ తరువాయి

రాజమండ్రిలో త్వరలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. దాంతో నీటికాలుష్యం మరింత తగ్గుతుందని మంత్రి నారాయణ తెలిపారు. పుష్కరాల పనుల్లో వివిధ శాఖలకు బడ్జెట్ కేటాయించినట్లు వివరించారు. ఎవరి పరిధిలో ఉన్న పనులు వాళ్లు చేస్తున్నారని, పుష్కరాల ఘాట్ల పనులు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. పుష్కరాల పనులను క్రమబద్ధంగా చేస్తున్నామన్నారు. కేవలం డ్రైనేజ్ పనులకే రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. 'పుష్కరాల పనులకు సీఎం రూ.580 కోట్లు కేటాయించారు. ప్రస్తుత నిధులతో తొలిదశ పనులు ప్రారంభిస్తున్నాం. రాజమహేంద్రవరంలో మురుగునీటి శుద్ధికేంద్రాలు నిర్మిస్తాం. గోదావరి నదిలో మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి రూ.140 కోట్లతో పనులు జరుగుతున్నాయి. రాజమండ్రిలో రోడ్ల నిర్మాణం, విస్తరణ, లైటింగ్ పనులు చేస్తాం. టీడీఆర్ బాండ్లు జారీ చేసి నగరంలో త్వరలోనే రోడ్ల విస్తరణ పూర్తి చేస్తాం. గోదావరిలో కాలుష్య నివారణకు పవన్ ఆదేశాల మేరకు నిధులు ఇస్తాం. నీటిపారుదలశాఖ నిధులతో ఘాట్ల ఆధునికీకరణ, విస్తరణ పనులు చక్కదిద్దుతున్నాం. 'పుష్కరాల పనుల నిమిత్తం రాష్ట్రం నుంచి వచ్చే ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. 'గోదావరి పుష్కరాలకు కనీసం సంవత్సర కాలం కూడా లేదు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చింది. వాటితో పనులు జరుగుతున్నాయి' అని ఎంపీ పురందేశ్వరి అన్నారు.

## లోకల్ బాడీ ఎలక్షన్స్ గురి...

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ పార్టీ నియోజకవర్గాల ఇంచార్జులు, మాజీ ఎమ్మెల్యేలతో భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా పార్టీపరంగా కొన్ని దిశానిర్దేశాలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి కూడా వారికి సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ముఖ్యంగా గత ప్రభవం తిరిగి తీసుకురావాలన్నదే జగన్ లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే.. ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. ఎవరు అధికారంలో ఉంటే వారే స్థానికంగా విజయం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అసలు పోటీ నుంచే తప్పుకొంది. అయినా.. కొందరు టీడీపీ నాయకులు పోటీ చేశారు. ఇక, ఇప్పుడు వైసీపీ స్థానికంలో అయినా.. గెలుపు గుర్రం ఎక్కి.. విజయం దక్కించుకుని గత ఎన్నికల్లో జరిగిన పరాభవం నుంచి బయట పడేందుకు ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వంపై ఉన్న సానుకూలత వైసీపీకి కలసి వచ్చేలా లేదు. పింఛన్ల పంపిణీ నుంచి గ్రామీణ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి వంటివి వైసీపీకి వ్యతిరేకతను కొనసాగిస్తున్నాయి. నాడు వైసీపీ పనులు చేసి ఉంటే ఇప్పుడు చెప్పుకొనేందుకు అవకాశం ఉండేదని కూటమి నాయకులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

# పది సంవత్సరాల క్రితంసంకుపర్తి గ్రామ వ్యవసాయ రైతుల భూముల కబ్జాపై అనంతగిరి మండల జనసేన పోరాటం ప్రారంభం

**భూ కబ్జాలపై రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేసిన మండల పార్టీ అధ్యక్షుడు మురళి. కార్యకర్తలు.**

**రైతులకు న్యాయం జరిగే వరకు భూ పోరాటం ఆగదు.**



**అనంతగిరి మండలం. జూలై 4. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం గుమ్మ కోట పంచాయతీ పరిధి సంకుపర్తి గ్రామానికి చెందిన గిరిజన వ్యవసాయ రైతు కూలీలకు సంబంధించిన 120. ఎకరాల వ్యవసాయ భూమిని మైదాన ప్రాంతభూ కబ్జాకోరులు గిరిజనుల నిరక్షరాసిని అమాయతాన్ని ఆసరా చేసుకుని సుమారు పది సంవత్సరాల క్రితం మొత్తం భూమిని దోచేశారు.విషయం తెలుసుకున్న జనసేన పార్టీ భూ పోరాటం ప్రారంభించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామంలో గల గిరిజనుల 120.ఎకరాల భూములు. ఆక్రమణలకు గురికావడంతో అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టెం మురళి విజయవాడ సమీపంలో గల మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ శంకరును శనివారం నాడు స్వయంగా కలిసి అధ్యక్షులు చిట్టం మురళి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామానికి చెందిన లిఅమాయక గిరిజనులను కొంతమంది భూ వ్యాపారులు మోసపూరితంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు, చంద్రమోహన్ మారుతి, పాపారావు తదితరులు గ్రామస్థులకు మద్యం తాగించి వారి నుంచి విలువైన భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామస్థులకు వాస్తవాలను తెలియనీయకుండా 120.ఎకరాల వ్యవసాయ భూమిని కబ్జా చేశారని శనివారం నాడు అనంతగిరి మండల కేంద్రంలో. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గిరిజన రైతులు మోసపోయిన విధానాన్ని వివరించారు అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ.గిరిజనుల భూములను పరిరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ అధిష్టానాన్ని కోరి నట్లు తెలిపారు. అంతేకాకుండా గిరిజనుల భూములను తిరిగి అసలు హక్కుదారులకు అప్పగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, భూ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేసులు నమోదు చేయాలని శంకుపర్తి గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకుపోరాటం కొనసాగుతుందని, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామనిచిట్టం మురళి స్పష్టం చేశారు.జనసేన పార్టీ ఎల్లప్పుడూ గిరిజనుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని, శంకుపర్తి భూ సమస్య పరిష్కారానికి పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చినట్లు మురళి తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులుచిట్టం మురళితో పాటు మండల కార్యదర్శి లక్ష్మణ్, మర్దగూడ సెగ్మెంట్ పీసా కార్యదర్శి రవి.తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరిగ్రామంలో!.. సుడిగాలి వానబీభత్సం!.. దెబ్బతిన్న ఐదుఇళ్లు!..







**వి.ఆర్.పురం,జులై4(ప్రజాజ్యోతి ప్రతినిధి)**శ్రీరామగిరి గ్రామంలో,శనివారం తెల్లవారు జామున దాదాపు మూడుగంటల సమయంలో తీవ్రమైన సుడిగాలివాన బీభత్సం సృష్టించడంతో ఐదుఇళ్లు తీవ్రంగాదెబ్బతిన్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే! మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో శుక్రవారం రాత్రి "సుడిగాలివాన" బీభత్సం సృష్టించింది.ఒక్కసారిగా వచ్చిన తీవ్రగాలివానకు నల్లారపు కృష్ణ,నాల్లారావు సీతారాములు, వనం శ్రీహరి,ఎడ్ల సత్యనారాయణ,నాల్లరపు సత్తిబాబు,నకు చెందిన ఇంటి పై రేకులు ధ్వంసమయ్యాయి, అదేవిధంగా అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు వల్లి సుందరం, (ఆంధ్రప్రభ రిపోర్టర్) కు చెందిన ఇంటిపక్కనఉన్న పురాతన పెద్ద చింత చెట్టు కొమ్మలువిరిగి ఇంటిపైపడటంతో సిమెంటు రేకులు పగిపోయి పాక్షికంగా దెబ్బతిన్నాయి.అంతెకాకుండా ఇంటి పక్కన ఉన్న చింతచెట్టు పెద్దకొమ్మలు విరిగివేలాడుతూ ఇంటిపైపడేటట్లు ఉన్నాయి.దురదృష్టంవెంటాడి ఇంటి పైన పడితే ఇల్లుపూర్తిగా ధ్వంసంఅయ్యే పరిస్థితి ఉంది. ఇరిగి పడేందుకు, సిద్ధంగాఉన్న చింత చెట్టు కొమ్మలు అధికారులు స్పందించి వాటిని తొలగించాలని, బాధితుడు కోరుతున్నాడు. అలాగే ఈసుడిగాలి దుమారంవల్ల నాలారపు కృష్ణ,కు చెందిన ఇంటి పైకప్పు సిమెంటురేకులు లేచిపోయి ఇంట్లోని సామాన్లు తడిసి ముద్దయ్యాయి. మొత్తంమీద శ్రీరామగిరి గ్రామంలో సుడిగాలివాన బీభత్సం సృష్టించి పాక్షికంగా కొన్ని కుటుంబాలను విషాదాన్ని నింపింది. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికప్రజలు కోరుతున్నారు.విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించాలని,విద్యుత్ సరఫరా త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు.తీవ్ర సుడిగాలివాన బీభత్సంసృష్టించిన విషయం తెలుసుకున్న స్థానిక సెక్రటరీ రవితేజ,స్థానిక రెవిన్యూ వి.ఆర్.ఓ రామకృష్ణ, దెబ్బతిన్నఇళ్లను సందర్శించి బాధితులను పరామర్శించారు. అదేవిధంగా ఏ.పీ.డబ్ల్యూ.జె జిల్లా ఉపాధ్యక్షుడు మసకపల్లి సత్తిబాబు,డివిజన్ ఉపాధ్యక్షుడు దన్నాన రామారావు,సీనియర్ పాత్రికేయుడు ఎక్కెల నాగేంద్రబాబు, ఆంధ్రప్రభ రిపోర్టర్ కు చెందిన,నల్లారపు కృష్ణ, నాల్లారావు సీతారాముల,కు చెందిన దెబ్బతిన్నఇళ్లను సందర్శించి బాధితులను పరామర్శించారు.

# డిమాండ్ల సాధనకై ఉద్యమిస్తాం ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు....

**6వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన......**

**మెమోరండం సమర్పిస్తున్న యూనియన్ నాయకురాలు.**




**చాగలమర్రి , జులై 04( ప్రజాజ్యోతి న్యూస్ );** అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ తమడిమాండ్ల సాధనకై ఈనెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యమిస్తూ తమ నిరసనను తెలియజేస్తామని శనివారం సంబంధిత అధికారులకు ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శి జులేఖ, ఏఐటీయూసీ జిల్లా సెక్రటరీ సుంకన్న, ధనుంజయ, జిల్లా సమితి కార్యదర్శి తిరుపాలమ్మ తమ డిమాండ్ల మెమొరండాన్ని ఐసిడిఎస్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ పని భారం తగ్గించి వేతనాలు పెంచాలని, గ్రా డ్యూటీ కి పూర్తి గైడెన్స్ ఇవ్వాలన్నారు. అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ కు ప్రమోషన్ కోసం మూడు సంవత్సరాలకు కుదించాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నవ చేతన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన యాప్ ను తీసివేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రీస్కూల్ బలోపేతానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత శ్రీను తదితరులు ఉన్నారు.

# ఉత్తరకంచి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంతెన కుటుంబ సభ్యులు అన్నదాన భోజనశాలకు కాంక్రీట్

--దాతల సేవాభావానికి ఆలయ కమిటీ అభినందనలు

--రూ.2 లక్షల వ్యయంతో భోజనశాల అభివృద్ధి..

--దాతలను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ



**కాకినాడ జిల్లా జూలై 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కల్పించేలా భోజనశాల ప్రాంగణాన్ని సుమారు రూ.2 లక్షల వ్యయంతో కాంక్రీట్ చేశారు.స్వర్గీయ మంతెన శ్రీరాములు,రామ తులసి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు మంతెన లక్ష్మణస్వామి, మంతెన సత్యనారాయణ,మంతెన వెంకటరమణ, మంతెన రాంబాబు ఈ అభివృద్ధి పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతల సేవాభావాన్ని కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు.ఆలయ అభివృద్ధికి,అన్నదాన కార్యక్రమాలకు దాతలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు మరిన్ని దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు.

# వివేకానంద విద్యాసంస్థల్లో ఘనంగా "రెడ్ కలర్ డే" వేడుకలు

--అధినేత ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో

ఘనంగా కార్యక్రమం




**కాకినాడ జిల్లా జూలై 04(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా జగ్గంపేటలోని వివేకానంద విద్యాసంస్థల ప్రీ-ప్రైమరీ విభాగంలో శనివారం "రెడ్ కలర్ డే" కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు ఎరుపు రంగు దుస్తులు ధరించి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.తరగతి గదులను ఎరుపు రంగు బెలూన్లు,పూలు,పండ్లు,వివిధ విద్యా సామాగ్రితో అందంగా అలంకరించారు.ఎరుపు రంగుకు సంబంధించిన వస్తువులను చిన్నారులకు చూపిస్తూ వాటి ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు సులభంగా వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాటలు రైమ్స్,ఆటలు,సృజనాత్మక కార్యకలాపాలు నిర్వహించి, పిల్లల్లో రంగులపై అవగాహన,పరిశీలనా నైపుణ్యం మరియు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ ఇటువంటి థీమ్ ఆధారిత కార్యక్రమాలు చిన్నారుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, ఆనందదాయకమైన వాతావరణంలో విద్యను అందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుంతకల్లు నుండి ధర్మస్థలంకు మహా పాదయాత్ర



**గుంతకల్లు జూలై 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ప్రతాపం రోడ్డు లో గల సిద్దేశ్వర దేవస్థానం నుండి సోమవారం ఉదయం 6 గంటలకు శివభక్త బృందం వారు గుంతకల్లు నుండి ధర్మస్థలంకు మహా పాదయాత్ర బయలుదేరను అర్చకులైన శిలామఠం రాజశేఖర్ స్వామి వారు తెలియజేశారు. పాదయాత్ర నందు పాల్గొని భక్తులు ఒక రోజు ముందుగా రాజశేఖర్ స్వామి వారికి పేరు నమోదు చేసుకోవాలని ఈ సెల్ నెంబర్ ద్వారా కాల్ చేయవచ్చు.9573644358 తెలిపారు.

## డోన్ శాంతిభద్రతలకుమరో ఆధునిక అడుగు,118,సీసీకెమెరాలు





**డోన్ ( ప్రజా జ్యోతి) జూలై 4**డోన్ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను డోన్ శాసనసభ్యులుకోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్పీసునీల్ షియోరాన్, చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు.ఎస్పీ సునీల్,ఎమ్మెల్యే జయసూర్య ప్రకాష్ రెడ్డిమాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసు శాఖ పనితీరు మరింత సమర్థవంతంగా మారడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లకు ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. డోన్ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 118 సీసీ కెమెరాల ద్వారా పట్టణంపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రత, ఆస్తుల రక్షణ వంటి అంశాల్లో పోలీసు శాఖకు మరింత బలం చేకూరుతుందన్నారు. సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థతో నేరాల నివారణతో పాటు నేరస్థులను వేగంగా గుర్తించే అవకాశం కూడా లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ ఆధునికీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు పారదర్శకమైన, సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు,ప్రజల సమన్వయం మరింత బలోపేతమైతే శాంతియుత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసులు, టౌన్ సిఐ ఇంతాజ్ భాష, ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర, రూరల్ సీఐ రాకేష్, ఎస్సై మమత, పోలీసు అధికారులు,పోలీస్ బృందం,తదిరులు పాల్గొన్నారు, .

## మన్యం వీరుడికి ఘన నివాళి.. మద్రిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా"



**మద్రిగూడెం, జూలై 4 (ప్రజాజ్యోతి):**మద్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన అల్లూరి సీతారామరాజు దేశభక్తి, త్యాగం, పోరాటపటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మన్యం ప్రాంత గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి వీరోచిత పోరాటం చేసి అమరుడైన అల్లూరిని ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాళేశ్వరరావు, రాధా, భవాని, అనిల్, సీత, శాంతి పాల్గొనగా, విద్యార్థులు ఉత్సాహంగా హాజరై అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు




**గుంతకల్లు జులై 4 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని శనివారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు దర్శించుకు న్నారు. ఎమ్మెల్సీకి ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, ప్రధాన అర్చకులు కే రాఘవా చార్యులు, వేద పండితులు స్వాగతం పలికారు, అనంతరం స్వామివారి శేష వస్త్రము, తీర్థప్రసాదాలు అందజేశారు.

## భారీ వర్షం బీభత్సం.. గంటల్లోనే స్పందించిన పంచాయతీ సెక్రటరీ!

**చెట్లు తొలగించి పాఠశాల దారిని పునరుద్ధరించిన బాబురావు**



**కూనవరం జులై 4 ప్రజా జ్యోతి** శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు కూలిపడటంతో పాటు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో పాఠశాలకు వెళ్లే మార్గం పూర్తిగా దిగ్బంధమైంది. విషయం తెలుసుకున్న మర్రిగూడెం ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ బాబురావు వెంటనే స్పందించి సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు. జేసీబీ, కార్మికుల సహాయంతో రహదారిపై అడ్డంగా పడిన చెట్లను తొలగించి, దారిని యథావిధిగా పునరుద్ధరించారు. ప్రమాదకరంగా ఉన్న విరిగిన విద్యుత్ స్తంభాల విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి మరమ్మతు చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో స్పందించి రాకపోకలు పునరుద్ధరించిన పంచాయతీ సెక్రటరీ బాబురావును అభినందించారు. త్వరితగతిన చర్యలు తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ తాపీ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, జూలై 4 :** కుక్కునూరులో జరిగిన మహాత్మా గాంధీ తాపీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం సర్వసభ్య సమావేశంలో,ప్రెసిడెంట్ గా తోట సత్తిబాబు,వైస్ ప్రెసిడెంట్ గా కర్నాటి కామేశ్వరరావు,సెక్రటరీగా బొల్లి రామారావు,జాయింట్ సెక్రటరీగా నరసింహారావు,ట్రెజరర్ గా మహమ్మద్ ఉస్మాన్ పాషా,ఆర్గనైజింగ్ సెక్రటరీ బుడుగు రాము, మెంబర్ దాసరి వెంకటేశ్వరరావు,సలహాదారులు, పరిటాల సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ తోట సత్తిబాబు మాట్లాడుతూ,మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా తాపీ కార్మికుల హక్కుల సాధనకు,వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని తెలిపారు.కార్మికుల సమస్యల కోసం ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## "మన్యం వీరుడికి ఎర్రజెండా వందనం.. అల్లూరి ఆశయ సాధనకు సీపీఎం ప్రతిజ్ఞ!

**కూనవరంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహణ -- గిరిజన హక్కుల కోసం ఆయన పోరాటం చిరస్మరణీయం: సీపీఎం**



**కూనవరం, జూలై 4 ( ప్రజా జ్యోతి):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కూనవరం మండలంలో సీపీఎం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. గిరిజనుల హక్కులు, స్వాభిమాన పరిరక్షణ కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అల్లూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని మన్యం వీరుడికి ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి బి.యం రమేష్ లక్ష విరాళం



**గుంతకల్లు జులై 4 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి శనివారము కర్ణాటక రాష్ట్రం బళ్లారి పట్టణ వాస్తవ్యులు బి. యం.రమేష్ తమ వంతు భక్తితో రూ. 1, 01100/- ( ఒక లక్ష 1100 రూపాయలు ) విరాళాన్ని ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అధికారు లకు అందజేశారు. దాత బి.యం. రమేష్ కి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# స్వతంత్ర పోరాట యోధునిగా అల్లూరికి దేశమంతా ఎంతో ప్రాముఖ్యత ఉంది





**పాలకొల్లులో అల్లూరి జయంతి వేడుకలలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ.**

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్.జూలై 4.** స్వాతంత్ర్య పోరాట యోధునిగా అల్లూరి సీతారామరాజుకు భారతదేశం ముఖచిత్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో క్షత్రియ సంక్షేమ పరిషత్ కల్యాణ మండపం నందు శనివారం జరిగిన అల్లూరి సీతారామరాజు 129 వ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భారతదేశం లో స్వతంత్ర పోరాట యోధులలో గత 70 ఏళ్లుగా నిర్లక్ష్యం చేయబడిన వారిని బిజెపి కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రాముఖ్యతని ఇచ్చిందన్నారు. 2022లో భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు నిలువెత్తు కాంశ్య విగ్రహాన్ని నరేంద్ర మోడీ స్వయంగా వచ్చి ప్రారంభించారన్నారు. దేశం కోసం అతి చిన్న వయస్సులోనే పోరాడి ప్రాణ త్యాగం చేసిన అల్లూరి పోరాట పటిమను త్యాగనిరతిని, దేశ భక్తిని భవిష్యత్ తరాలకు తెలిసేలా కార్యక్రమాలు చెయ్యాలన్నారు. భారత దేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న రోజుల్లో ప్రపంచానికే విశ్వ గురువుగా నిలబెట్టానున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ చేస్తున్న సంక్షేమ సేవా కార్యక్రమాలను కేంద్ర మంత్రి అభినందించారు. సభలో అతిధిగా పాల్గొన్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి క్షత్రియ సంక్షేమ పరిషత్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చేస్తున్న అల్లూరి జయంతి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న నిర్వహకులకు, క్షత్రియ పెద్దలకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. తాను పాలకొల్లు శాసన సభ్యునిగా మూడుసార్లు విజయం సాధించడంలో క్షత్రియులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. అల్లూరి త్యాగనిరతిని నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసే విధంగా తాను అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు ప్రతినెల వివిధ గ్రామాలలో ధర్మారావు పౌండేషన్ తరపున నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు.తొలుత అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు పాల్గొన్న అతిధులు అందరూ పూలమాలలతో నివాళులు అర్పించగా, వేదిక పైన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కేంద్రమంత్రి రాష్ట్రమంత్రులు పుష్పాలతో నివాళు లు అర్పించారు. అనంతరం కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు అయిన గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు సుశీల దంపతులను కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ రాష్ట్ర మంత్రి రామానాయుడు మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు క్షత్రియ ఫెడరేషన్ చైర్మన్ చెరుకూరి వెంకటపతిరాజు క్షత్రియ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన చేకూరి సూర్యనారాయణ రాజు (సూరిబాబు) మాట్లాడుతూ గాంధీ భగవాన్ రాజు చేపట్టిన పదవులకు న్యాయం చేయడంతో పాటు వ్యక్తిగతంగా సామాజిక సేవా కార్యక్రమాలు పాల్గొంటూ పలువురిని ఆదుకుంటున్నారన్నారు. వర్మ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతిని దక్షిణాదిన ఎంతో గౌరవంగా జరుపుతూ ఉంటారని ఉత్తరాదిన ఆ గౌరవం దక్కటంలేదని అన్నారు. కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన ప్రాంతమైన మోగల్లులో జన్మించి మన్యం ప్రాంతానికి వెళ్లి దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటం జరిపి ప్రాణ త్యాగం చేశారన్నారు. అటువంటి అల్లూరి సీతారామరాజు రాముడు పుట్టిన క్షత్రియ వంశంలో పుట్టడం ఇంత పేరు పొందడం క్షత్రియుల అదృష్టమన్నారు. సభలో పాల్గొన్న అతిధులు అందరినీ నిర్వాహకులు అల్లూరి సీతారామరాజు జ్ఞాపికలతో సత్కరించారు. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చెరుకూరి వెంకటపతి రాజు అంగర రామమోహన్ ఉన్నమట్ల కపర్ధి బోణం వెంకట నరసయ్య పొత్తూరు రామాంజనేయరాజు చెరుకూరి వెంకటేశ్వర వర్మ చెరుకూరి శ్రీనివాసరాజు వేగేశ్న రంగరాజు భూపతి రాజు విశ్వనాథరాజు పి ఎస్ ఎస్ యన్ రాజు( డిటిడిసి బాబు) రుద్రరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ కార్యదర్శి కె యస్ పి యన్ వర్మ సహాయ కార్యదర్శి కనుమూరి సీతారామరాజు కోశాధికారి కోసూరి వెంకటసుబ్బరాజు కార్యదర్శి వేగరాజు వెంకట సోమరాజు దండు గోపాలకృష్ణంరాజు రుద్రరాజు రమేష్ రాజు తదితరులు పర్యవేక్షించారు.

# మాబాల్యం ఒక వరం!..







**మాజీవితం ఒకకథ కాదు ఈతరం ఎప్పటికీ చూడలేని ఒక అందమైన అధ్యాయం!..**

**వి.ఆర్.పురం,(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మాబాల్యం మాకుఒక వరం మేము పెరిగిన 1980 కాలంలో డబ్బువిలువ తెలిసేది. మనుషుల విలువ ఇంకాఎక్కువగా తెలిసేది10 పైసల కోసం మారాం చేసినరోజులు,5 పైసల ఐస్ తింటే స్వర్గంచూసిన ఆనందం,పాతపుస్తకాలు కొనుక్కుని చదివిన రాత్రులు, స్కూల్లో పంతులు నేర్పిన పాఠాలు,ఆ క్రమ శిక్షణ, కల్మషంలేని స్నేహం, పాఠశాల చదువులు, ఆ రోజులే వేరు.వివిధభారతిలో రేడియో పాటలతో నిద్రపోయిన సాయంత్రాలు,రాత్రులు,శుక్రవారం, శనివారం,ఆదివారం సినిమాలు,ఇవన్నీ కేవలం జ్ఞాపకాలు కాదుఒక అందమైన యుగం.అప్పట్లో ప్రతి ఇంటి ముందుఅరుగు ఉండేది.ఆ అరుగు మీద మనుషులు ఉండేవారు మాటలు కబుర్లతో కాలక్షేపం.ఇప్పుడు పెద్ద పెద్ద ఇళ్లు ఉన్నాయి,కానీ ఆ అరుగు లాంటి అనుబంధం కనిపించడంలేదు.పక్కింటి వాళ్లు బంధువుల్లాఉండే వారు. వారిఇంట్లో వండింది,పక్కింట్లోకి (ఇంటికి) వచ్చేది.ప్రక్కఇంట్లో వండింది వేరే ఇంటికి వెళ్లేది.గోడలువేరైనా మనసులు ఒక్కటిగా ఉండేవి.రేషన్ క్యూల్లో నిలబడ్డాం కానీ సహనాన్ని నేర్చుకున్నాం.చెప్పులు లేకుండా బడికి వెళ్లాం కానీ జీవితంలో ఎత్తుకు ఎదిగేందుకు ప్రయత్నించాం.విలాసాలు లేకపోయినా విలువలు ఉండేవి.సౌకర్యాలు లేకపోయినా సంతోషం ఉండేది. గూటిబిళ్ళలలాట,కొక్కో,గోలీలాటలు,ఏడు పెంకులు తొక్కుడు బిళ్ళ,టింగు టింగ్,ఆ ఆటల్లో గెలుపు ఓటములు మాత్రమే కాదుస్నేహం ఉండేది.సహకారం ఉండేది.జీవితం ఉండేదిగంగిరెద్దు కోసం ఎదురుచూసిన వాళ్లం,చిలక జోస్యం కోసం ఆసక్తిగా నిలబడిన వాళ్లం,కోతులాట చూస్తూ చప్పట్లు కొట్టిన వాళ్లం, వినోదం కోసం స్క్రీన్ అవసరం లేదు,మనుషులే వినోదం.సినిమా టికెట్ల కోసం చెమటోడ్చిన ఆరోజులే వేరు.నమో వేంకటేశ పాటవేస్తే సినిమా మొదలైయ్యేది. ఆజ్ఞాపకాలను నెమర వేస్తూనే ఉన్నాం. మొత్తం మీద ఆరోజులేవేరు.మళ్లీరావు.ఒక ఉత్తరంవస్తే పండగ. ఒకఫోటో తీయించుకుంటే అదో జ్ఞాపకం.ఒక సినిమా చూస్తే నెలరోజుల చర్చ,మంచి మంచి కబుర్లు,కానీ ఇప్పుడు, వేలఫోటోలు ఉన్నాయి,కానీ జ్ఞాపకాలు తక్కువ, వేల కాంటాక్టులు ఉన్నాయి,కానీ పలకరించే వాళ్లు తక్కువవేల ఛానెల్లు ఉన్నాయి,కానీ కుటుంబమంతా కలిసి చూసే కార్యక్రమంలేదు.ప్రపంచం ముందుకు వెళ్లిందికానీ?బాల్యం వెనక్కి వెళ్లిపోయింది.ఇప్పటి పిల్లలకు అన్నీ ఉన్నాయి కానీ? మట్టిలోఆడిన ఆనందంలేదు.అన్నీ తెలుసుకానీ? ఎదురు చూసే ఓపిక లేదు.అన్నీ దొరుకుతున్నాయి కానీ?దేనిపైనా మమకారం లేదు.మాతరం గొప్పదని కాదు,కానీ?కొరతలో సంతోషం వెతకడంనేర్చుకున్నాం.కష్టాల్లో నవ్వడం నేర్చుకున్నాం. తక్కువలో తృప్తి పడటం నేర్చుకున్నాం. మనుషులను ప్రేమించడం నేర్చుకున్నాం.అందుకేమాబాల్యం ఒక జ్ఞాపకం కాదు ఒక వరం,మాతరం ఒక వయసు కాదు ఒక అనుభవం.మాజీవితం ఒక కథ కాదు,ఈ తరంఎప్పటికీ మళ్లీ చూడలేని ఒకఅందమైన అధ్యాయం.ఆరోజులు తిరిగిరావు కానీ? ఆజ్ఞాపకాలు గుండె ఆగేవరకు మనతోనే ఉంటాయి.

# 602 మొబైళ్లు బాధితులకు అప్పగింత

**--రూ.1.20 కోట్ల విలువైన ఫోన్ల రికవరీ..**

**--రాష్ట్రంలో కాకినాడ పోలీసులకే ప్రత్యేక గుర్తింపు**

**కాకినాడ జిల్లా జూలై 04(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పోగొట్టుకున్న,చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించే విషయంలో కాకినాడ జిల్లా పోలీసులు మరోసారి విశేష ఫలితాలు సాధించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 12వ విడత మొబైల్ రికవరీ మేళాలో రూ.1.20 కోట్ల విలువైన 602 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు.సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా జిల్లా ఐటీ కోర్ బృందం ఐఎంఈఐ ట్రాకింగ్,జి పిఎస్ ట్రేసింగ్, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ నిఘా, డేటా విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకుంది. అనంతరం వాటిని అసలు యజమానులకు అందించింది. ఇప్పటివరకు 12 విడతల్లో మొత్తం 4,603 మొబైల్ ఫోన్లను రికవరీ చేయగా, వాటి విలువ రూ.7.68 కోట్లకు చేరిందని ఎస్పీ తెలిపారు. మొబైల్ రికవరీలో రాష్ట్ర స్థాయిలో కాకినాడ జిల్లా ముందంజలో నిలుస్తోందన్నారు. మొబైల్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సైబర్ మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో విశేష కృషి చేసిన జిల్లా ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి.దుర్గా శేఖర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది, డీసీఆర్‌బీ,పీసీఆర్, సంబంధిత డీఎస్పీలు,సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (పరిపాలన) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ ఎస్‌డీపీఓ పాటిల్ దేవరాజ్ మనీష్ (ఐపీఎస్), స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ ఎ. సన్నాసిరావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే 'కూటమి' ధ్యేయం.. నియోజకవర్గ సమగ్రా భివృద్ధే నా లక్ష్యం!

ఎటపాక మండలంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సుడిగాలి పర్యటన

పలు అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

బాధిత కుటుంబాలకు భరోసా.. కష్టకాలంలో అండగా ఉంటామని ఎమ్మెల్యే అభయం

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం











**ఎటపాక, జూలై 4 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి శనివారం ఎటపాక మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు, వివిధ కారణాలతో బాధల్లో ఉన్న నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో ఉంటున్న ఎమ్మెల్యేకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముందుగా మండల పరిధిలోని గౌరీదేవిపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మాధవరావుపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు పీఐయూ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం గన్నేరుకొయ్యపాడులో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మెరుగైన రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా, సంక్షేమ పథకాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబాలకు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం తోటపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యుత్, రోడ్లు, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనే గ్రామీణాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. గన్నవరం గ్రామానికి చేరుకుని మాతృవియోగంతో ఉన్న టీడీపీ సీనియర్ నాయకుడు కరి శ్రీను కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం పురుషోత్తపట్నం గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తదుపరి మాతృవియోగంతో బాధపడుతున్న చేకూరి కృష్ణయ్య కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అలాగే ఐటీడీపీ అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ కుమారుడికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీల మండల అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న సభ్యులు, వివిధ అనుబంధ కమిటీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 14లోగా ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోండి: మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు జూలై 4 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ జూలై 14 వరకు మాత్రమే అందుబాటు లో ఉంటుంది. ఈ గడువు ముగిసేలోగా ప్రతి ఒక్క ఓటరు ఈఎప్ ఫారం లో తమ వివరాలను భర్తీ చేసి తమ బి ఎల్ ఓ కు అందజేయ వలసినదిగా ఓటర్లకు గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి విజ్ఞప్తి చేశారు. అలాగే ఆదివారం (నేడు) ప్రత్యేక డ్రైవ్ ప్రజల సౌకర్యార్థం నేడు అనగా తేదీ 05-07-2026 (ఆదివారం) రోజున కూడా క్షేత్రస్థాయిలో బి.ఎల్.ఓలు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు టీచర్లు పూర్తి స్థాయిలో అందుబాటు లో ఉంటారు. ఉద్యోగస్తులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలందరూ ఈ సెలవు దినం అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఓటు వివరాలను నమోదు లేదా సవరణ చేసుకోవచ్చు.సహాయ కేంద్రం 2002 ఓటర్ల జాబితా వివరాల కొరకు మరియు ఇతర సందేహాల నివృత్తికై మున్సిపల్ ఆఫీస్ నందు ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు ఈ సహాయ కేంద్రాన్ని సందర్శించి తగిన సమాచారా న్ని పొందవచ్చు. ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. అర్హులై న ప్రతి ఒక్కరూ జూలై 14 లో గా ఈ సవరణ ప్రక్రియను పూర్తి చేసుకుని, బాధ్యతా యుతమైన పౌరులుగా తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

## సీనియర్ నేత 'కరి శ్రీను'ను పరామర్శించిన రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి

మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



**ఎటపాక, జూలై 4 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కరి శ్రీను మాతృమూర్తి ఇటీవల కన్నుమూసిన సంగతి విదితమే. శనివారం మండల పర్యటనకు విచ్చేసిన రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి ప్రత్యేకంగా గన్నవరం గ్రామంలోని కరి శ్రీను నివాసానికి చేరుకున్నారు. తీవ్ర మాతృవియోగంతో బాధపడుతున్న కరి శ్రీనును, ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శిరీష దేవి ఓదార్చారు. అనంతరం శ్రీను తల్లిగారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కరి శ్రీను కుటుంబానికి మాతృవియోగం తీరని లోటని, పార్టీ కోసం ఎంతో కాలంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకుడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను కోరుతూ తన గాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని కరి శ్రీను కుటుంబానికి తమ పరామర్శలు తెలియజేశారు.

## అత్యవసర వాహన సేవలు ఉపయోగించుకోండి - ప్రభుత్వ వైద్యురాలు ప్రత్యూష

వాహనాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ ప్రత్యూష .........





**చాగలమర్రి , జూలై 04 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అత్యవసర పరిస్థితులలో ఉచిత వాహన సేవలను గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోండి అని ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ప్రత్యూష తెలిపారు.శనివారం ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, విఖ్యాత్ రెడ్డి, సహకారంతో సల్లా మదన్మోహన్ పుట్టిన రోజు సందర్భంగా నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో సల్లా నాగరాజు యాదవ్ అత్యవసర వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష, నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ వాహనానికి పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి వాహన సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా వాహన సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్,టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, బీసీ సంఘం నాయకులు రామతీర్థం, ఎస్సి సెల్ తాలుకా ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు , టైలర్ భాష సయ్యద్ బషీర్ కలాం బీడి బషీర్, పీరయ్య, సురేంద్ర, కామిశెట్టి మధు అశోక్, హుస్సేన్ మోహన్, శ్రీను చంద్ర, చంద్రబాబు,అశోక్ మోహన్ కృష్ణ, హాస్పటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అంతరాయలతో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు

కరెంట్ అంతరాయలతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు



**కూనవరం. జులై 4 ప్రజా జ్యోతి** కూనవరం మండలంలో తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలతో. కూనవరం, వి. ఆర్ పురం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీ మార్త శ్రీ రామ్మూర్తి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏవీ లేకపోయినా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవు తోందని అన్నారు.విద్యుత్ కోతల కారణంగా విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుండగా, చిన్న వ్యాపారులు, రైతులు, సాధారణ వినియోగదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తాగునీటి సరఫరా, గృహ అవసరాలు విద్యుత్‌పై ఆధారపడిన ఇతర పనులు సైతం నిలిచిపోతున్నా యని ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం సరైంది కాదని స్థానికులు అభిప్రాయపడ్డారు. కింద స్థాయి సిబ్బంది రాత్రి పగలు కష్ట పడి పని చేసినా ఎక్కోడో ఒక చోట సమస్య తలెత్తుతుందని అన్నారు. ఈ సమస్య పై సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ అంతరాయం గల కారణాలను వెల్లడించడంతో పాటు, విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి నిరంతర విద్యుత్ సరఫరా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, నాగమణి,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, ఎంపీటీసీ అమ్మాజి, మాజీ ప్రజా ప్రతినిధులు బొగ్గా వెంకమ్మ, తాళ్లూరి శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు, తెల్లం తమ్మయ్య, మడెం బాబురావు, నానుపల్లి హరిబాబు, శ్రీరాములు, లక్ష్మయ్య కన్నయ్య, ధర్మయ్య, దన్నూరి శ్రీనివాసరావు, భీస్మారావు నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి కృతజ్ఞతలు తెలిపిన దంచర్ల గ్రామ ప్రజలు



**గుంతకల్లు జూలై 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని దంచర్ల గ్రామంలోని శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధి కోసం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.20 లక్షల నిధులు మంజూరు అయ్యేలా ప్రత్యేక కృషి చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి వారి సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామికి దంచర్ల గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం గుంతకల్లులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుమ్మనూరు నారాయణస్వామిని కలిసి శాలువాతో సత్కరించి, గ్రామ దేవాలయ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి తమ తరఫున కృతజ్ఞతలు తెలియచేశారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అందిస్తున్న సహకారం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిధులు దేవాలయ అభివృద్ధి కి ఎంతో ఉపయోగపడతా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంచర్ల గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బుర్జ మండలం అప్పలపేటలో ఆధ్యాత్మిక పండగ వాతావరణం.. మూడు రోజులు నుంచి జాతర



**బుర్జ::ప్రజాజ్యోతి** స్థానిక మండలం పరిధిలో అప్పలపేట గ్రామం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామ దేవత శ్రీ అసిరి తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు, జలాధివాసం, ప్రాణప్రతిష్ట కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారి ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని అప్పలపేట గ్రామంలో మూడు రోజుల పాటు పండగ వాతావరణం నెలకొననుంది. గ్రామస్తులంతా ఏకమై అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మూడు రోజులు ఆలయంలో ప్రత్యేక అర్చనలు, పలు కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ ప్రతినిధులు, యువత ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ దేవత ప్రతిష్టతో అప్పలపేటలో పండగ సంబరాలు మిన్నంటాయి.

## భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై సమగ్ర అవగాహన




**గుంతకల్లు జూలై 4 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం వేదిక అంబేద్కర్ నగర్ ప్రతినిధి బి పెద్ద నాగరాజు ఆధ్వర్యంలో శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరి డిగ్రీ కాలేజ్ దగ్గర కాలువ గడ్డ వీధిలో ఎస్ఆర్ఐ పై సమగ్ర అవగాహ న కార్యక్రమం జరిగింది. పెద్ద నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు 325 ప్రకారం భారత పౌరుడై 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారికి ఓటు హక్కు కల్పించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పన సర్ కోసం ప్రభుత్వం నిర్వహిస్తు న్న కార్యక్రమం లో ఓటర్లకు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని సర్ పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగ అవగాహన వేదిక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బందికి సహాయంగా ఓటర్లకు సర్ పై అవగాహన కల్పించి వారి అనుమానాల ను నివృత్తం చేసి దరఖాస్తుల ను పూర్తి చేయడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళా విభాగ అధ్యక్షులు జింకల సరస్వతి పాల్గొన్నారు.కాలనీవాసులు మాట్లాడుతూ మాలాంటి అవగాహన లేని వారికి ఓటు పైన ఓటు యొక్క ప్రత్యేకత గురించి తెలియజేస్తూ ఓటు లిస్టులో ఉండేలా చూస్తే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకోవాలని అవగాహన ఉన్నవాళు అవగాహన లేని ప్రజలకు క్యాంపులు నిర్వహిం చి అవగాహన కల్పించడం మంచిదని తెలియజేశారు. సామాన్య ప్రజలకు ఈ కార్యక్రమం పై అవగాహన లేదు కనుక స్వచ్ఛంద సేవా సంస్థలు సామాజిక బాధ్యత కలిగిన పౌరులు ప్రజలకు మంచి అవగాహన కల్పించి అర్హత కలిగిన ప్రతి పౌరుడు పేరు ఓటర్ జాబితాలలో ఉండేలా చూసుకోవడం మన అందరి బాధ్యతను తెలియజే శారు. ఓటు ఎప్పుడైతే ఉంటుందో ఆ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజా స్వామ్యాన్ని మరింత బలో పేతం చేయడంలో ప్రజలు ముందుంటారని తెలియజే శారు. ఓటర్లకు సర్ పై అవగాహన కల్పిస్తూ వారు అనుమానాలను నివృత్తి చేస్తూ దరఖాస్తులను పూర్తి చేసి ప్రభుత్వ సిబ్బందికి అలాగే ప్రజలకు సహకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ, వెంకటమ్మ నయోమి, సావిత్రి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

అల్లూరి ఆశయాలు యువతకు స్ఫూర్తి: ఎంపీడీవో వాసుదేవరావు



**పొందూరు:::ప్రజా జ్యోతి** స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో శనివారం స్వాతం త్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామ రాజు 129వ జయంతి నిర్వహించారు. ఎంపీడీవో వాసుదేవరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ త్యాగాలు, దేశభక్తిని కొనియాడారు. యువత అల్లూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు సింహాచలం, దుంపల అప్పన్న, పరిపాలనాధికారి జి. మధుసూదనరావు, కె. ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలి

## గిరిజనులకు అండగా నిలిచిన వ్యక్తి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

-మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు-



**బుట్టాయగూడెం జూలై 04(ప్రజాజ్యోతి):-** బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి మన్యం ప్రాంతంలో గిరిజనులకు అండగా నిలిచిన స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు.అల్లూరి సీతారామరాజు 129 వ జయంతి ని పురస్కరించుకొని శనివారం మండలంలోని నూతిరామన్నపాలెంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో చేసిన పోరాటాన్ని నాయకులకు కార్యకర్తలకు వివరించారు.మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఎంతో గొప్ప పోరాట యోధుడని , భారతదేశంలో చరిత్రలో స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి గొప్ప విప్లవకరుడుగా అల్లూరి సీతారామరాజు నిలిచారని,గిరిజన హక్కుల కోసం వీరోచత పోరాటం చేసి బ్రిటిష్ పాలకులను గడగడ లాడించాడని ఆయన పేర్కొన్నారు.అలాగే ఈనెల ఏడవ తేదీన జంగారెడ్డిగూడెంలో పొగాకు రైతులకు మద్దతు ప్రకటించాలని కోరుతూ వామపక్షాలతో కలిసి వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టినట్లు, ర్యాలీలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో పాటు స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు



**తాళ్లపూడి, జూలై 4, ప్రజాజ్యోతి న్యూస్** వంగవీటి మోహన రంగా 79 వ జయంతి వేడుకలను మండలంలోని ఘనంగా నిర్వహించారు. తాళ్లపూడి, వేగేశ్వరపురం, పెద్దేవం గ్రామాలలోఅభిమానులు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు మాట్లాడుతూ మోహనరంగా చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరం యువతకు ఆదర్శం అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన రంగా ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పెద్దేవం గ్రామంలో రంగా అభిమానులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోరం పోసిబాబు,దూడల నాగు, బండారు అంజి, నామన చిన్న బూరయ్య, కల్లూరి సుబ్రహ్మణ్యం, బోడపాటి కాశి, గెడ్డం గాంధీ, సిద్ధంశెట్టి స్వామి, మరియు రంగా అభిమానులు పాల్గొన్నారు

## అల్లూరి సీతారామరాజు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ఏ ఎస్ పి బొడ్డు హేమంత్



**చింతూరు జులై 4 ప్రజాజ్యోతి** అల్లూరి సీతారామరాజు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చింతూరు ఏఎస్పి బొడ్డు హేమంత్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఏఎస్పీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో తెల్ల దొరలకు కునుకు లేకుండా చేసి, గిరిజనుల,అడవి, భూమి, నీరు హక్కుల కోసం బ్రిటిష్ సామ్రాజ్య ధోరల మీద యుద్ధం నడిపిన వ్యక్తి, సమూహ శక్తి అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. గిరిజనుల కు సామాజిక న్యాయం, గిరిజనుల హక్కుల కోసం పోరాడి, స్వాతంత్రం కోసం ప్రాణాలు వదిలిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వదూవరులనుఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె సంజామల ప్రజాజ్యోతి :జులు=4** సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన శ్రీమతి బాయిరెడ్డి లక్ష్మీదేవి మరియు చంద్రశేఖర్ రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు ఆల్వకొండ క్రాస్ రోడ్ నందు గల కాశిరెడ్డి నాయన ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి గారు...

మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి ప్రజా జ్యోతి 4, జూలై** రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి. రాజ కుమారి , సిబ్బంది, రైతులు, పాల్గొని గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు ఆలస్యంగా పడటం, తక్కువ వర్షపాతం నమోదవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వాతావరణ శాఖ సూచనలను అనుసరించి సాగు పనులు చేపట్టాలని సూచించారు.

- వాతావరణ సూచనలను ప్రతిరోజూ గమనించి వాటి ఆధారంగా వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహించాలి.
- వర్షాలు స్థిరంగా ప్రారంభమైన తర్వాతే ప్రధాన పంటల విత్తనాలు వేయాలి.
- ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి.
- తక్కువ కాలంలో పండే మరియు కరువును తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలి.



- వర్షపు నీటిని పొలాల్లో నిల్వ ఉంచేందుకు గట్లు, ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్ మరియు ఇతర తేమ సంరక్షణ పద్ధతులను పాటించాలి.
- సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు సమగ్ర చీడపీడల యాజమాన్యాన్ని అమలు చేయాలి.
- పంటలకు అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలి.

వ్యవసాయ శాఖ అధికారులు, రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి సాంకేతిక సూచనలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళిక రూపొందించుకొని, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే పంట నష్టాలను తగ్గించి మంచి దిగుబడులు సాధించవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, వేలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం , యువ రైతులు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాలే దేశానికి స్ఫూర్తి.. టేకుల బోరులో బిజెపి నేతల ఘన నివాళి

విప్లవ జ్యోతి అల్లూరికి వందనం...

పూలమాలలతో ఘనంగా జయంతి నిర్వహణ





**కూనవరం, జూలై 4:** ప్రజా జ్యోతి పోలవరం జిల్లా కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, బీజేపీ కూనవరం మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ పోలవరం జిల్లా ఆర్గనైజర్ గీద శ్రీనివాస్తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలు, గిరిజనుల హక్కుల కోసం సాగించిన పోరాటం చిరస్మరణీయ మని కొనియాడారు. యువత అల్లూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం అల్లూరి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 54వ, పుట్టినరోజు జరుపుకుంటున్న నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న,



**బనగానపల్లె =జులై =4 ప్రజాజ్యోతి** తాను.4.7.1973 లో కోయిలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామంలో జన్మించిన బోదనం బాలనాగన్న తన తల్లిదండ్రులు నిరుపేద కుటుంబ ంలో నుంచి వచ్చి తనను ఇంతటి స్థాయికి తీసుకురావడంలో ఎంతో కృషి చేసిన నా తల్లిదండ్రులకు మరియు నా బంధువులకు ముఖ్యంగా నా భార్య పిల్లలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాలనాగన్న తెలిపారు. ఈ సందర్భంగా తన కాలనీలోని కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేశారు. అంతేకాకుండా బర్త్డే ఫంక్షన్ లో పాల్గొన్న వారికి భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బాలనాగన్న మాట్లాడుతూ నాకు డీవీఎంసీ పదవి కట్టబెట్ట డానికి స్వయంగా కృషి చేసిన రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టుబడులు, మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు, మరియు బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ నీయులు పెద్దలు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను రాబోయే రోజుల్లో జనార్ధన్ రెడ్డి ఏ పదవిని ఇచ్చినా అది తూచా తప్పకుండా పాటి స్తానంటూ నా పుట్టినరోజు సందర్భంగా ఆయనకు వాగ్దానం చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయన భార్య ఆయన భోధనం. పద్మావతి, భోధనం. రవితేజ, బాలాజీ బాబు లతోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి యువతకు అల్లూరి మార్గమే శిరోధార్యం

సామాజిక కార్యకర్త:మేకల కృష్ణ



**శంఖవరం: జులై 4 (ప్రజా జ్యోతి న్యూస్)**నేటి సమాజంలో జరుగుతున్న అక్రమాలపై రాజ్యాంగబద్ధంగా యువత ఉద్యమించాలని, ఆ ఉద్యమానికి అల్లూరి సీతారామరాజు చేసిన స్వాతంత్ర్య సమరం స్ఫూర్తితో ముందుకు నడవాలని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో అల్లూరి 129వ జయంతిని పురష్కరించుకుని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలో గల అల్లూరి విగ్రహానికి శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గునపర్తి అపురూప్, గుద్దాటి నాగేశ్వరరావు, బొమ్మిడి చిట్టిబాబు, రేలంగి దొంగబాబు, పడాల కృష్ణమూర్తి, పర్వత రామకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ శంఖవరం గ్రామ ప్రజలకు అల్లూరికి మంచి అనుబంధం ఉన్నదని, నాటి స్వాతంత్ర్య సమర పోరాట సమయంలో శంఖవరంలోని మెయిన్ ఎలిమెంటరీ స్కూలుకు చేరుకున్న అల్లూరిని గ్రామ ప్రజలు ఆదరించి, ఆయన ఉద్యమానికి సంఘీబావం తెలిపి, ఆయన అడుగుజాడల్లో నడిచారన్నారు. శంఖవరం గ్రామం నుండే కలెక్టర్ కు అల్లూరి మిరపకాయ టపాను నేను శంఖవరం గ్రామంలో ఉన్నానంటూ పంపించార న్నారు. నాటి అల్లూరి స్ఫూర్తితోనే యువత సమాజంలో కొందరు అక్రమార్కులు, అసాంఘిక శక్తులు చేస్తున్న అవినీతి, అక్రమాలపై రాజ్యాంగబద్ధంగా పోరాడాలన్నారు. కమిటి సభ్యుడు గుద్దాటి నాగేశ్వరరావు, గునపర్తి అపురూప్ మాట్లాడు తూ అల్లూరి స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు సమాజ శ్రేయస్సుకు కార్యోన్ముఖులై సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో రేలంగి వెంకటరమణ, జట్లా రాము, యిసరపు సింహాద్రి, కుర్రే మురళీ, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## రామన్న కుటుంబాని పరామర్శించిన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :జులై=4 ప్రజాజ్యోతి** అవుకు పట్టణానికి చెందిన కాపు సామాజిక నాయకుడు,వైఎస్సార్సీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కునుకుంట్ల రామన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి...స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో కునుకుంట్ల రామన్న పై అక్రమ కేసులు బనాయించి పిడి యాక్ట్ అమలు చేసి కడప జైలుకు తరలించారని ఆం దోళన వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు పాత కేసులను తెర పైకి తీసుకువచ్చి వైఎస్సార్సీపీ క్యాడర్ ను లక్ష్యంగా చేసు కొంటున్న కూటమి ప్రభుత్వం..... కేసుల మీద ఉన్న శ్రద్ధ సంక్షేమం,అభివృద్ధి పై దృష్టి సారించాలని కూటమి ప్రభు త్వానికి హితవు పలికిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసా ని రామిరెడ్డి .వైఎస్సార్సీపీ పార్టీ తరుపున కునుకుంట్ల రామ న్న కు అన్ని విధాల అండగా ఉంటాం. మాజీ ఎమ్మెల్యే కాట సాని రామిరెడ్డి అక్రమ అరెస్ట్‌ల పై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తాం.మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

## ఉప్పునీటి చెరువులు ఆపండి గొల్లగరువు లో రైతులు ఆందోళన





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకురు శివారు గొల్లగరువు లో చేపల చెరువు అని కొత్తపల్లి సత్యనారాయణ చెప్పి చుట్టుప్రక్కల రైతులను మోసం చేసి ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి ఉప్పునీటిని 30% ఉన్న నీటిని ఇంజన్ ద్వారా రాత్రి వేళలో చెరువులకు తోడుతున్న కౌలు రైతు కర్రి శేషాద్రి. రాత్రి వేళలో తోడుతున్న నీటిని అడ్డుకున్న రైతులు. రైతులు మాట్లాడుతూ చెరువు చుట్టూ సుమారు 350 ఎకరాల పంట ఉందని ఎకరం 50 బస్తాల పండే వరి చేను ఈ చెరువుల వలన కనీసం 30 బస్తాలు పండడం లేదని తెలిపారు. గత ఐదు నెలలుగా కాట్రేనికోన మండలం మత్స్యశాఖ అధికారి వారికి మరియు మండల తహసిల్దార్ వారికి తెలియజేయగా తమ గోడు పట్టించుకోవడంలేదని రైతులు వాపోయారు. రాత్రి వేళలో తోడుతున్న నీటిని అడ్డుకున్న రైతును అడగగా తిరిగి మాపై కేసులు పెట్టాడని మీడియాకు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులు నిలిపివేయా లని అధికారులను కోరుతున్నామని రైతులు తెలిపారు

# డోన్ పట్టణ కేంద్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కంట్రోల్ రూమ్ కు 118 సీసీ కెమెరాల అనుసంధానం...**

**నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు....**



**నంద్యాల ప్రజాజ్యోతి జులై =4** డోన్ పట్టణంలో ప్రజల భద్రత, నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమర్థవంతమైన నిఘా కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారు, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ ప్రారంభించారు ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మొత్తం 118 సీసీ కెమెరాలను అనుసంధానం చేశారు. వీటి ద్వారా పట్టణంలోని రాకపోకలు, ప్రజా రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు మరియు ఇతర కీలక ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించే అవకాశం కలుగుతుంది. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా నేరాలను ముందస్తుగా నివారించడం, నేరస్తులను త్వరగా గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం, శాంతి భద్రతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనలమేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నేరాలు నియంత్రించాలని సదుద్దేశంతో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారి సహకారంతో డోన్ పట్టణ కేంద్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ నందు చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ మరియు ట్రాఫిక్ కంట్రోల్, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ఇక్కడ ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నకు 118 కెమెరాలను అనుసంధానం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా ప్రజలు ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసువారికి సమాచారం అందిస్తే వారి ఇంటికి ఎల్ ఎచ్ ఎం యస్ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలి అనే ఆప్ ద్వారా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ఇంటిలో ప్రవేశించిన కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించే ఏర్పాటు చేయడం జరిగిందని డోన్ సబ్ డివిజన్ లోని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంతటి ఆధునిక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయుటలో సహాయ సహకారాలు అందించిన డోన్ ఎమ్మెల్యే గారికి మరియు కృషి చేసిన డిఎస్పి శ్రీనివాసులకు డోన్ పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సహకారంతో డోన్ సబ్ డివిజన్ ను మరింత సురక్షితమైన, ప్రశాంతమైనదిగా తీర్చిదిద్దేందుకు ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శంకుపర్తి గ్రామ రైతుల అక్రమ భూ కబ్జాలపై గ్రీవెన్స్ కార్యక్రమములో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దోన్ను దొరకు సుర్రా వెంకటేష్ గ్రామస్తులు ఫిర్యాదు.



**అనంతగిరి మండలం. జులై 4. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం. గుమ్మ కోట పంచాయితీ. సంకుపర్తి గ్రామానికి చెందిన 150.మంది గ్రామ గిరిజన రైతులకు సంబంధించిన 120. ఎకరాల వ్యవసాయ భూమిని మారుతి అనే వ్యాపారి మధ్యవర్తిగా వ్యవహరించి భూ కబ్జాకోరులకు అప్పగించి అమాయకులైన గిరిజన రైతులకు మోసగించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకుని భూ దోపిడీకి పాల్పడి ఉన్నారని.అంతేకాకుండా మృతి చెందిన వ్యక్తులు బ్రతికున్నట్టు సృష్టించి తప్పుడు డాక్యుమెంట్లతో భూములు రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారని ఫిర్యాదులో పేర్కొంటూ శుక్రవారం నాడు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అరకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దొరకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకుడు సుర్రా వెంకటేష్. తెలుగుదేశం పార్టీ నాయకులు. మరియు గ్రామస్తులు ఆదివారం నాడు విలేకరులకు తెలిపారు.

## విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

**పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా? స్వయంగా పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి**



**నంద్యాల శిరివెళ్ల ప్రజాజ్యోతి =4** నంద్యాల జిల్లాలో పర్యటించిన ఫుడ్ కమిషనర్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి శనివారం సిరివెళ్ల మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్,కస్తూర్బా బాలికల విద్యాలయం (హాస్టల్), ప్రాథమిక ఉన్నంత పాఠశాల,ఏపీ మోడల్ స్కూల్,ఏపీ మోడల్ కాలేజ్‌తో పాటు పలు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు,చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా వంటగదిలోకి వెళ్లి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా కోడిగుడ్ల నాణ్యత,వంట పరిశుభ్రత,ఆహార నిల్వ విధానం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన చిత్త విజయ ప్రతాప్ రెడ్డి, “మీకు ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందుతున్నదా? కోడిగుడ్లు,ఇతర పోషకాహారం సక్రమంగా ఇస్తున్నారా? ”అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన స్పందనను నమోదు చేసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం విద్యార్థులు చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు. పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ,ఇటువంటి ఆకస్మిక తనిఖీలు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాల్లో నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## జనసేన నిర్మాణ సారధుల సమాచారం సేకరణ దరఖాస్తు స్వీకరణకు మరో రెండు రోజులు గడువు పెంపు

**జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ నేత పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి**



**రాయచోటి జూలై 04 ప్రజా జ్యోతి** గ్రామ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గం నేత పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి అన్నారు . గత ఐదు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం బాగా జరుగుతోందని ఆయన అన్నారు. అందులో భాగంగా జనసేన కార్యకర్తల నుంచి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నందువలన మరో రెండు రోజుల్లో పొడిగించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ తరపున శ్రీనివాసరావు(కే కే)విచ్చేసి అవగాహన కల్పించారన్నారు.ఇందులో భాగంగానే రాయచోటి నియోజకవర్గం పరిధిలోని జనసేన నాయకులకు,కార్యకర్తలకు,వీర మహిళలకు పార్టీ నిర్మాణ సారథ్యం గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ క్రమంలోనే రాయచోటి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల్లో జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి పని చేసిన నాయకులు కార్యకర్తలు,మధ్యలో పార్టీలో చేరి కష్టపడుతున్న వారు నియోజవర్గ స్థాయి జనసేన పార్టీ కార్యాలయంలో సంప్రదించి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అలాగే గ్రామపంచాయతీ స్థాయి,మండల స్థాయి,నియోజకవర్గ,పార్లమెంట్ స్థాయిలలో పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ పదవులు కావాలని ఆసక్తి కలిగిన జనసేన పార్టీ నేతలు,కార్యకర్తలు రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# పెద్దాపురం నవోదయ విద్యాలయలో పోలీసుల అవగాహన సదస్సు

**--ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు-డిఎస్పీ తిలక్**
**--పోక్సో చట్టం,మహిళా రక్షణపై విద్యార్థులకు విస్తృత అవగాహన**
**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి-సీఐ వైఆర్కే ఈగల్స్ క్లబ్ ఏర్పాటు దిశగా చర్యలు**
**--విద్యాసంస్థల్లో యాంటీ-ర్యాగింగ్ కమిటీ తప్పనిసరి**
**--క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలి -- పోలీసుల సూచన**




**కాకినాడ జిల్లా జూలై 04(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ఎస్పీ జి మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ చట్టం,మహిళలు,బాలికల రక్షణ చట్టాలు,పోక్సో చట్టం, నూతన క్రిమినల్ చట్టాలు,శక్తి యాప్,‘డ్రగ్స్ వద్దు బ్రో’ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దాపురం ఎస్‌డీపీవో ఏబీజీ తిలక్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి విద్యాసంస్థలో యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసి,కళాశాల ప్రాంగణం,హాస్టళ్లలో ఎలాంటి ర్యాగింగ్ జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థులకు పోక్సో చట్టం, మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలు,నూతన క్రిమినల్ చట్టాల్లోని ముఖ్యాంశాలను వివరించారు.సీఐ వైఆర్కే శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించాలని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా పరస్పర సహకారంతో స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని సూచించారు. విద్యాసంస్థలో ఈగల్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని,అత్యవసర పరిస్థితుల్లో మహిళల భద్రత కోసం ఉపయోగపడే శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ శరత్ చంద్ర కీర్తి,ఎస్సైలు యు పాపారావు, నూకరాజు, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసేన ‘నిర్మాణ సారథుల’ సమావేశం

**హాజరైన ఎటపాక మండల నాయకుడు రాపోలు కుమారస్వామి**
**దిశానిర్దేశం చేసిన కొణిదెల నాగబాబు**



**ఎటపాక, జూలై 4 (ప్రజాజ్యోతి):**రానున్న రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అగ్రనేతలు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రంపచోడవరంలో ‘జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ’ సమావేశాన్ని ప్రతిష్ఠాత్మకంగా శనివారం నిర్వహించారు. జనసేన కీలక నాయకులు కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి, ఎటపాక మండల జనసేన పార్టీ నాయకులు రాపోలు కుమారస్వామి హాజరయ్యారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, ప్రతి గ్రామస్థాయిలో జనసేన కార్యకలాపాలను విస్తరించడం, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పార్టీ సంస్థాగత బలాన్ని పెంచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లపై నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కొణిదెల నాగబాబు మాట్లాడుతూ.. “పార్టీ నాయకత్వం నిర్దేశించిన కార్యాచరణను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడమే మన ప్రధాన లక్ష్యం కావాలి. ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి” అని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం ద్వారానే జనసేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, నిర్మాణ సారథులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోన్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

**ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎస్పీ సునీల్ సెరాన్**
**118 సీసీ కెమెరాలతో పట్టణంపై నిరంతర నిఘా**



**డోన్, జూలై 4,(ఆంధ్రపత్రిక)** డోన్ పట్టణంలో శాంతిభద్రతల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలీసు శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందే అవకాశం ఉంటుందని అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 118 సీసీ కెమెరాల ద్వారా 24 గంటలపాటు నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఈ వ్యవస్థతో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, ప్రజల భద్రత, ఆస్తుల రక్షణ మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థ నేరాలను అరికట్టడమే కాకుండా, నేరస్థులను త్వరగా గుర్తించి చర్యలు తీసుకునేందుకు దోహదపడుతుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ ఆధునికీకరణకు ప్రాధాన్యత ఇస్తోందని, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవల కోసం అవసరమైన చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు--ప్రజల భాగస్వామ్యం పెరిగితే శాంతియుత, సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.జిల్లా ఎస్పీ సునీల్ సెరాన్ మాట్లాడుతూ..కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పట్టణంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన మరింత సమర్థవంతంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా భద్రతా వ్యవస్థకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ఇంతియాజ్ భాష, సీఐ సీఎం రాకేష్ ప్యాపిలి సీఐ వెంకటరామిరెడ్డి, బనగానపల్లె సీఐలు మంజునాథ్ రెడ్డి , ప్రవీణ్ కుమార్, ఎస్సై లు మమత, శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్, రాచర్ల ఎస్ఐ రమేష్ బాబు, జలదుర్గం ఎస్ఐ డి. అనిల్ కుమార్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా చొరవతో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం

## నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు

## రూ 6.50 లక్షల వ్యయంతో ప్లాంట్ నిర్మాణం



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జూలై 4** నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో శాసనసభ్యులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండల పరిదిలోని రేకలకుంట పంచాయతీ వాంపల్లెచెరువు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి శనివారం రూ 6.50 లక్షల వ్యయంతో ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలను మరింత మెరుగుపర్చేందుకు ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణంతో తమ ప్రాంతంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి, ఏపీఓ హరికృష్ణ, సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు, పెరుగు నాగేంద్ర, పుటాల శివా యాదవ్, విజయచంద్ర,చంద్ర ఓబుళ నాయుడు, ప్రభాకర్, నాగిపోగు మధు, నాగిపోగు సుధాకర్, కోడూరు సుధాకర్, నాగిపోగు ప్రసాద్, శాంతయ్య మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూలు :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఉరుకొండపేట గ్రామంలో కోలాహలం నెలకొంది. రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీగా ఎన్నికైన 20 ఏళ్ల నాటి మరిచిపోలేని అనుభూతితో గ్రామంలో అడుగుపెట్టిన ముఖ్యమంత్రి కి ఆత్మీయులు, ఆనాటి పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆనాటి సహచరులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో అలనాటి తోటి సహచరులను అప్యాయంగా పలకరిస్తూ ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ వారి బాగోగులు అడుగుతూ ముఖ్యమంత్రి గారు గత అనుభవనాలను నెమరువేసుకున్నారు. కొందరు 20 ఏళ్ల కిందట దిగిన ఫోటోలను చూపిస్తూ పాత అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, , ఎంపీలు మల్లు రవి, , వేం నరేందర్ రెడ్డి, , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి:

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆర్థిక వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలు, రాజకీయ జీవితం, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కొణిజేటి రోశయ్య నిరాడంబర జీవనశైలితో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం, పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు, క్రమశిక్షణ, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వామి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు కన్న కృష్ణ, మునీందర్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు పలువురు అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పార్స 2026 భేటీలో పాల్గొన్న కేటీఆర్

**హైదరాబాద్** c ఫిల్మ్ నగర్లోని ఏఖీఅ కన్వెన్షన్లో జరిగిన 'స్పార్స - 2026' వార్షిక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజ సేవకు అంకితమైన 'టచ్ ఏ లైఫ్' (ఛీబీఇష్ర్త జీ ఒతిటవ) థీమ్తో సాగుతున్న ఈ సంస్థ, మహిళల విద్య, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఉపాధి అవకాశాల కల్పన ద్వారా వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ సమావేశంలో కేటీఆర్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన 50వ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆర్థికంగా వెనుకబడిన 50 మంది యువతుల చదువు మరియు సాధికారత బాధ్యతను స్వీకరించారు. ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎవరైనా అవసరంలో ఉన్నప్పుడు సహాయం చేయడం మానవత్వమని, భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా కూడా ఇలాంటి సత్కార్యాలకు పూర్తి సహకారం అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా ూఖంఖీూం సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు

## భయం వీడండి... ఫిర్యాదు చేయండి...

**మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్:**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మహిళలు,బాలికల భద్రతకు భరోసాగా రామగుండం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం సేవలందిస్తున్నాయని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖపై, షీ టీమ్స్పై విశ్వాసం, భరోసాతో మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్లో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు, బాలికలు, చిన్నారులను ఎవరైనా వేధించినా వెంటనే షీ టీమ్స్కు సమాచారం అందించాలని సూచించారు. షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కూడా కాల్ చేయవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ-సేఫ్ (ు-ాంఈఇ ? ట్రావెల్ సేఫ్) యాప్ను వినియోగించుకోవాలని సూచించారు.

## పైడిమెట్ట పాఠశాలలో మహనీయులకు నివాళులు



**తాళ్లపూడి, జులై 4** పైడిమెట్ట గ్రామంలో ఉన్న మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో శనివారం అల్లూరి సీతారామరాజు జయంతి, పింగళి వెంకయ్య, స్వామి వివేకానంద వర్ధంతులు నిర్వహించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు విద్యార్థులకు వారి గొప్పతనాన్ని వివరించారు. అల్లూరి సీతారామరాజు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ వారిని ఎదిరించి మన్యంలో సైన్యం ఏర్పరచుకొని చిన్న వయసులోనే భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప విప్లవ వీరుడు అని చెప్పారు. పింగళి వెంకయ్య భారత దేశ స్వాతంత్ర్యత కోసం గాంధీ సమయంలో పోరాటం చేసాడు. భారతీయ జాతీయతకు , ఐక్యతకు చిహ్నంగా జాతీయ జెండాను గాంధీజీ సూచనలతో రూపొందించిన మహనీయుడు అని అన్నారు. స్వామి వివేకానంద భారతదేశ గొప్పతనాన్ని, తాత్వికతను దేశదేశాలలో చాటి చెప్పిన గొప్ప దేశ భక్తుడు అని వివరించారు. ఇలాంటి మహనీయులను, వారి జీవిత విశేషాలను తెలుసుకొని వారిని గౌరవించాలని, వారి విలువలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి. కె పద్మావతి, ఉపాధ్యాయులు జంగా లక్ష్మీపతి, పాఠశాల ఆయా కొప్పాక చిట్టెమ్మ ఉన్నారు

## అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామి వైభవంగా శనివారం పూజలు....



**చాగలమర్రి , జులై 04 ( ప్రజాజ్యోతి న్యూస్ );** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూడురాళ్ళపల్లె, గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూజ నిర్వహించారు. దాదాపుగా 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేశారు. భజన బృందంతో ప్రతి శనివారం' భజన కార్యక్రమం చేస్తున్నారు. పూజకు ఉభయదారులుగా పాలగిరి నారాయణ రెడ్డి ధర్మపత్ని లక్ష్మమ్మ రమేష్ రెడ్డి పాలగిరి సుబ్బారెడ్డి ధర్మపత్ని ఆదిలక్ష్మి కుమార్తెలు మేఘన , జాహ్నవి, నవ్యశ్రీ , ఎద్దుల గణపతి రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరి కుమారుడు ఎద్దుల చంద్రసేనా రెడ్డి ధర్మపత్ని లలిత కుమార్తె హిమజా , మనుకార్తిక్ రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. తిప్పసాని శేఖర్ రెడ్డి శాలువ కప్పి ఉభయదారులుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ యూనిట్ చార్జిగా అభినందన పత్రం అందుకున్న వల్లూరి నాగేశ్వరరావు



**కౌతాళం జూలై 04 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని కుంభళనూర్ క్యాంపు టిడిపి సీనియర్ నాయకులు అయినటువంటి నాగేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు పార్టీ కార్యాలయంలో ఏపీ రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా ఉత్తమ యూనిట్ ఇన్చార్జిగా ఎంపికైన వల్లూరి నాగేశ్వరరావుకి అభినందన పత్రం అందజేయడం జరిగింది. వల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఈరోజు ఈ అభినందన పత్రం నాకు అందజేశారని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ బాషా**



**రాయచోటి జూలై 04 ప్రజా జ్యోతి** కుప్పం పర్యటనకు విచ్చేసిన నా ప్రాణం కంటే మిన్నైనా గౌరవ ముఖ్యమంత్రివర్యులు అమరావతి సృష్టికర్త నవ్యాంధ్ర నిర్మాణ తొలి రథసారథి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మెచ్చిన నాయకుడు గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు మన ప్రియతమ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారితో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ బాషా ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ కుప్పంలో 30 పెద్ద పరిశ్రమలు రావడం వల్ల దాదాపుగా నలభై వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు ఇది ఒక గొప్ప చరి త్రాత్మక విషయమని తెలిపారు కుప్పం ప్రజలు తండోపతండాలుగా వచ్చి గౌరవ ముఖ్యమంత్రివర్యు లు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు బ్రహ్మరథం పట్టారని చెప్పారు. మరియు కుప్పంలో అధునాతనమైన బస్టాండు నిర్మాణం త్వరలో చేపడతారని తెలిపారు.

## కుప్పంలో సీఎం ను కలిసిన అంబేద్కర్ గురుకుల పాఠశాల టీచర్స్ / లెక్చరర్స్ యూనియన్ నాయకులు.




**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జులై 4** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల లో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్స్ /లెక్చరర్స్ యూనియన్ నాయకులు. చాలా సంవత్సరాలనుండి పని చేస్తున్న పార్ట్ టైం టీచర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ పథకాలకు అర్హులు చేయాలని, పెండింగ్ వున్న శాలరీలు విడుదల చేయాలని, మా శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వగా సీఎం గారు సానుకూలంగా స్పందిచారని రాష్ట్ర నాయకులు గురురత్నం తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆదినారాయణ రెడ్డి, ప్రవీణ్, మురగారెడ్డి, తిరుపాల్, ప్రవీణ్, గణేష్ తదితరులు పాలొగొన్నారు.

## శంఖవరంలో ఘనంగా వంగవీటి 79వ జయంతి



**శంఖవరం: జూలై 4 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రం శంఖవరంలో కీ.శే. వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలను రామ జన్మభూమి వీధి ప్రజలు, సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రామ జన్మభూమి వీధిలో గల వంగవీటి విగ్రహానికి మేకల కృష్ణ పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ వంగవీటి ఒక్క కులానికో, మతానికో ప్రతినిధి కాదని, ఆయన బడుగు, బలహీన వర్గాలు, పేదల అణచివేతలను అడ్డుకుని, వారికి అండగా నిలిచిన ఆపద్బాంధవుడన్నారు. అటువంటి మహనీయుని స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు పేదలకు అండగా నిలిచి, వారి శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. నేటి రాజకీయాల్లో వంగవీటి లాంటి నేత నేడు మనకు లేకపోవడం ఎంతో తీరని లోటన్నారు. కార్యక్రమం అనంతరం స్వామి వివేకానంద 124వ వర్ధంతి, పింగళి వెంకయ్య 63వ వర్ధంతి లను నిర్వహించి, అంజలి ఘటించారు. కార్యక్రమంలో కోన శేఖర్, బొమ్మిడి చిట్టిబాబు, రేలంగి దొంగబాబు, కుర్రే మురళీ, దాసరి గుర్రాజు, పడాల కృష్ణమూర్తి, గవరసాని దొంగబాబు, గవరసాని నాని, పడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆదోని మాజీ ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ రెడ్డి మరియు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి



**కౌతాళం జూలై 04 ప్రజా జ్యోతి** ఆదోని చేకూరి ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి కౌతాళం మండలం కుంబలనూరు ఫస్ట్ క్యాంప్ పి.రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్య క్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ చట్టం అమలు:**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్యంగా ప్రవర్తించడం, అసభ్య పదజాలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వల్ల సాధారణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు.ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-07-2026 నుండి 01-08-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి వాటి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్



చట్టం,1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**డీజే సౌండ్స్, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు,రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి అంతరాయం కలగకుండా,శబ్ద కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. అయితే,ఏదైనా కార్యక్రమం నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు.మైక్ సెట్ వినియోగానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.అనుమతి లేకుండా డ్రోన్లను వినియోగించడం కూడా నిషేధితమని, డ్రోన్లను వినియోగించాలనుకునేవారు సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందాలని సూచించారు.డీజే సౌండ్స్, డ్రోన్లకు సంబంధించిన ఈ నిషేధాజ్ఞలు కూడా 01-07-2026 నుండి 01-08-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి వాటి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఃఒం2 (బూత్ లెవెల్ ఏజెంట్స్) సమావేశం శనివారం జరిగింది. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు ఎస్ఐఆర్ (౹ఎఖీ) బోథ్ మండల అబ్జర్వర్ ఆడే గజేందర్ గారి ముఖ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని ఃఒం2లు, సూపర్వైజర్లు మరియు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడంలో ఃఒం2ల పాత్ర ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఎస్ఐఆర్ (౹ఎఖీ) కార్యక్రమంలో ప్రతి ఒక్కరి బాధ్యతలను ఆయన క్షుణ్ణంగా వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి బూత్ పరిధిలో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో దూసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ విజయవంతమైన సమావేశంలో ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఖఅఆ) ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కురుమే మహేందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ నియోజకవర్గ ౹ఎఖీ కోఆర్డినేటర్ ఁఒ అదిలాబాద్ జిల్లా స్పోక్‌పర్సన్ పసుల చంటి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి,జిల్లా బఞ,బబి అట్రాసిటీ జిల్లా చైర్మన్ అంజయ్య,సూపర్వైజర్లు షేక్ మొహమ్మద్, షమిందర్, శ్రీనివాస్, దశరథ్ , మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేరుగు నరసింహదాస్, ధన్నూర్ బి సర్పంచ్ రోహిణి వినయ్ రెడ్డి, కుచలపూర్ ఉప సర్పంచ్ రెడ్డి ,నక్కలవాడ సర్పంచ్ నవీన్ తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# పొంచి ఉన్న సూపర్ ఎల్నినో... ఆహార భద్రతకు ముప్పు తప్పదా?

**హైద్రాబాద్ :** ఆహార భద్రతకు ముప్పు తప్పదా?వాతావరణ పరిస్థితులు అంతకంతకు అధ్వానంగా మారుతున్నాయి. నిపుణులు 'తీవ్రస్థాయి సూపర్ ఎల్నినో ముప్పు పొంచి ఉండంటూ హెచ్చరిస్తున్నారు. ఇండియా ఇప్పటికే దాని ప్రతికూల ప్రభావాలకు గురవుతోంది. పైగా ఈ ఏడాది రుతువవన వర్షపాతం దీర్ఘకాలిక నగటులో 90శాతమే ఉంటుందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఇంతకీ దేశంపై ఎల్నినో ప్రభావం ఎలా ఉండనుంది? దాన్ని సమర్థంగా ఎదుర్కోవడమెలా? వసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో కొన్నాళ్లకిందట తటస్థంగా ఉన్న 'ఎల్నినో-నదరన్ అసిలేషన్' పరిస్థితులు ఎల్నినో పరిస్థితులుగా మారుతున్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది. మన దేశంలో నైరుతి రుతుపవనాల కాలంలో ఎల్నిన్ పరిస్థితులు ఏర్పడేందుకు అవకాశం ఉన్నట్లు భారత ఉష్ణమండల వాతావరణ అధ్యయన సంస్థ (ఐఐటీఎం), భారత వాతావరణ శాఖ(ఐఎండీ) పేర్కొన్నాయి. ఇతర అంతర్జాతీయ వాతావరణ నమూనాల అంచనాలూ ఇదే సూచిస్తున్నాయి. ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో కనిపిస్తున్న తటస్థ ద్విధ్రువ త(ఐవోడీ) పరిస్థితులు రుతుపవనాల కాలంలోనూ కొనసాగవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంటే, భారత్లో రుతుపవన కాలంలో ఎలి నినో ఏర్పడి, సెప్టెంబరు వరకు కొనసాగుతుందన్న నూట. దీనివల్ల వర్షపాతం గణనీయంగా తగ్గిపోయే ప్రమాదముంది. అంతవరకు మనం తీవ్రమైన వేడి, పొడి వాతావరణం, అలస్యపు వర్షాలతో కూడిన పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి.జీవనోపాధికి గట్టి దెబ్బ పసిఫిక్మహాసముద్రంలో ఏర్పడే ఎల్నినో శీతాకాలం వరకు కొనసాగవచ్చని పలు విదేశీ సంస్థలు సూచిస్తున్నాయి. ఇది మన రుతుపవనాలను తూర్పువైపు పసిఫిక్



మహాసముద్రంలోకి నెట్టే అవకాశం ఉంది. ప్రస్తుత ఉపగ్రహ డేటాను పరిశీలిస్తే, ఈ కదలిక స్పష్టంగా కనిపిస్తోంది. భారత్లో నమోదైన తీవ్రస్థాయి వడగాడ్పులు ఎల్నినో సంకేతాలేనని వాతావరణ నిపుణులు అంటున్నారు. ఈసారి వేసవిలో ఇండియా వివరీతమైన ఉష్ణోగ్రతలను చవిచూసింది. ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన పది నగరాలు మన దేశంలోనే ఉన్నాయని నివేదికలు తెలిపాయి. భారత ఉపఖండంలో నగటి, రాత్రి ఉష్ణోగ్రతలు రెండూ పెరిగాయి. మరోవైపు, హిమాలయాలకు ఉత్తరాన 2000-2500 కిలోమీటర్ల పొడవైన మేమాల సమూహం ఏర్పడింది. ఇది దక్షిణ దిశగా దూసుకొచ్చి గంగా మైదాన ప్రాంతాల్లో వాతావరణ జీభత్సాన్ని సృష్టించవచ్చు. ఈ వింత వాతావరణ పరిణామాల కారణంగా ఒక్క యూపీలోనే 30కి పైగా జిల్లాలు బలమైన గాలులు, తుపానులు, భారీ వర్షాలను చూశాయి. ప్రజలు దీన్ని వేడి నుంచి ఉపశమనంగా భావించారు. కానీ, నిజానికి ఇది రుతువవనాలు ఉపఖండం లోపలికి విస్తరించకుండా అడ్డుకుంటున్న వాతావరణ వైపరీత్యం!

వాతావరణ వరంగా 2026న సంవత్సరం తీవ్రమైన అనిశ్చితికి దారితీయవచ్చు. దీనివల్ల ఇకుట్ల పాలవనున్న వర్షాధార రైతులను ఆదుకోవడం పై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే, మన సేద్య రంగంలో దాదాపు 60 శాతం మందివర్షాలపై ఆధారపడినవారే. పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాల సాగు ద్వారా దేశానికి పౌష్టికాహారాన్ని అందించడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు. వర్షపాతం సగటు కంటే తగ్గితే, అది కేవలం ఆహార భద్రతను మాత్రమే కాకుండా, లక్షలాది రైతుల జీవనోపాధిని కూడా నేరుగా దెబ్బతీస్తుంది. ప్రస్తుత అస్థిర, అలన్య వాసల కారణంగా వర్షాధార రైతులు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం శ్రేయస్కరం కాదు. గడచిన అయిదేళ్లలో భారతదేశం అతితక్కువ వ్యవధిలో అత్యధిక వర్షపాతం నమోదైన జూన్ నెలను, అత్యంత పొడి వాతావరణం కలిగిన అగస్టు, అక్టోబరు నెలలను చూసింది. తీవ్రమైన వడగాడ్పులు, పశ్చిము వాతావరణ కల్లోలాలు సంప్రదాయ వాతావరణ చక్రాలను పూర్తిగా మార్చేశాయి. దీనివల్ల వర్షాధార రైతులు తీవ్రంగా నష్టపోయి, అప్పుల ఊబిలో దిగబడిపోయారు. గడచిన అయిదేళ్లలో ఒక్క 2025-26లోనే రికార్డు స్థాయిలో ధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ, 2021-22 నుంచి ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గడం వల్లే గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుసుతులపై తాత్కాలిక నిషేధం విధించాల్సి వచ్చింది. ఈ సమస్యలకు తోడు, ఇరాన్ యుద్ధం వచ్చిపడింది. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది.

## పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూలు :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఉరుకొండపేట గ్రామంలో కోలాహలం నెలకొంది. రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీగా ఎన్నికైన 20 ఏళ్ల నాటి మరిచిపోలేని అనుభూతితో గ్రామంలో అడుగుపెట్టిన ముఖ్యమంత్రి కి ఆత్మీయులు, ఆనాటి పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆనాటి సహచరులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో అలనాటి తోటి సహచరులను అప్యాయంగా పలకరిస్తూ ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ వారి బాగోగులు అడుగుతూ ముఖ్యమంత్రి గారు గత అనుభవనాలను నెమరువేసుకున్నారు. కొందరు 20 ఏళ్ల కిందట దిగిన ఫోటోలను చూపిస్తూ పాత అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, , ఎంపీలు మల్లు రవి, , వేం నరేందర్ రెడ్డి, , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి:

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆర్థిక వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలు, రాజకీయ జీవితం, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కొణిజేటి రోశయ్య నిరాడంబర జీవనశైలితో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం, పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు, క్రమశిక్షణ, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వామి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు కన్న కృష్ణ, మునీందర్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు పలువురు అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పార్స 2026 భేటీలో పాల్గొన్న కేటీఆర్

**హైదరాబాద్** c ఫిల్మ్ నగర్లోని ఏఖీఅ కన్వెన్షన్లో జరిగిన 'స్పార్స - 2026' వార్షిక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజ సేవకు అంకితమైన 'టచ్ ఏ లైఫ్' (౧నీబీఇష్ట్ర జీ ఒతిటవ) థీమ్తో సాగుతున్న ఈ సంస్థ, మహిళల విద్య, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఉపాధి అవకాశాల కల్పన ద్వారా వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సమావేశంలో కేటీఆర్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన 50వ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆర్థికంగా వెనుకబడిన 50 మంది యువతుల చదువు మరియు సాధికారత బాధ్యతను స్వీకరించారు. ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎవరైనా అవసరంలో ఉన్నప్పుడు సహాయం చేయడం మానవత్వమని, భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా కూడా ఇలాంటి సత్కార్యాలకు పూర్తి సహకారం అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా ౹ఖంఙీం సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు

## భయం వీడండి... ఫిర్యాదు చేయండి...

**మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్:**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మహిళలు,బాలికల భద్రతకు భరోసాగా రామగుండం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం సేవలందిస్తున్నాయని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖపై, షీ టీమ్స్‌పై విశ్వాసం, భరోసాతో మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్‌లో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు.మహిళలు, బాలికలు, చిన్నారులను ఎవరైనా వేధించినా వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు.షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కూడా కాల్ చేయవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ-సేఫ్ (ౖ-చాంఈఇ ? ట్రావెల్ సేఫ్) యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

## 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

**కోలారి వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభింపచేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**గ్రామస్తుల వినతి - ఎమ్మెల్యే స్పందన**

**తీరనున్న ప్రయాణికుల కష్టాలు**



బజార్ హత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామం సమీపంలో వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు వర్షాలతో బురదమయంగా మారి ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి చరవాణిలో సమస్య తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అప్రోచ్ రోడ్డు పనులను శనివారం ప్రారంభింపచేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ.. సమస్య ఉంది అని తెలియజేసిన 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కొల్హారి అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో ఇచ్చొడ నుంచి సోనాల మహారాష్ట్ర వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తోలుగుతాయని, గ్రామస్తులు సహకరించాలని అన్నారు

## బిజినెస్

### జూన్‌లో ఎక్కువ మంది కొన్న కారు ఇదే!



భారత ఆటోమొబైల్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో.. వినియోగదారుల అభిరుచుల్లో కూడా గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎస్‌యూవీ వాహనాలకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జూన్ నెలలో కార్ల అమ్మకాల్లో టాటా మోటార్స్ అద్భుత ప్రదర్శన కనబరిచింది. జూన్ నెలలో టాటా మోటార్స్ దేశీయంగా మొత్తం 63,083 ప్రయాణికుల వాహనాలను విక్రయించింది. గత ఏడాది ఇదే నెలలో విక్రయించిన 37,237 వాహనాలతో పోలిస్తే 69 శాతం వృద్ధి నమోదు చేసింది. ముఖ్యంగా పంచ్, నెక్సాన్, టియాగో కొత్త వెర్షన్‌లకు వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. పెట్రోల్, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వంటి అన్ని రకాల మోడళ్లకు బుకింగ్‌లు పెరగగా, కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు కూడా 14,800 యూనిట్లకు చేరి కొత్త రికార్డు సృష్టించాయి. అమ్మకాల పరంగా టాటా పంచ్ మొదటి స్థానంలో నిలిచి 21,006 యూనిట్లు విక్రయించింది. టాటా నెక్సాన్ 18,335 యూనిట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇక మారుతి సుజుకి డిజైర్ 17,899 యూనిట్లతో మూడో స్థానాన్ని దక్కించుకొని, దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న సెడాన్‌గా తన స్థానాన్ని కొనసాగించింది. తరువాత స్థానాల్లో వ్యాగన్‌ఆర్ (16,952 యూనిట్లు), ఎర్టిగా (16,111 యూనిట్లు), స్విఫ్ట్ (15,215 యూనిట్లు), మహీంద్రా స్కార్పియో (14,097 యూనిట్లు), ఫ్రాంక్స్ (13,135 యూనిట్లు), బాలెనో (12,488 యూనిట్లు), హ్యుందాయ్ వెన్యూ (10,776 యూనిట్లు) నిలిచాయి. టాటా మోటార్స్ తొలి రెండు స్థానాలను దక్కించుకున్నప్పటికీ, టాప్-10 జాబితాలో ఆరు మోడళ్లతో మారుతి సుజుకి ఆధిపత్యాన్ని కొనసాగించింది. డిజైర్, వ్యాగన్‌ఆర్, ఎర్టిగా, స్విఫ్ట్, ఫ్రాంక్స్, బాలెనో మోడళ్లు కలిపి 91,780 యూనిట్ల అమ్మకాలు నమోదు చేశాయి. ఇది టాప్-10 కార్ల మొత్తం అమ్మకాలలో 57 శాతానికి పైగా ఉండటం విశేషం. ఈసారి టాప్-10 జాబితాలో సాధారణంగా స్థానం సంపాదించే హ్యుందాయ్ క్రెటా కనిపించలేదు. సరఫరాదారుల ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా ఉత్పత్తి తాత్కాలికంగా అంతరాయం కలగడంతో క్రెటా అమ్మకాలు తగ్గాయి. అలాగే కొత్త వెర్షన్ విడుదలకు ముందు మారుతి సుజుకి బ్రెజ్జా అమ్మకాలు కూడా తగ్గడంతో అది కూడా టాప్-10 జాబితాలో చోటు దక్కించుకోలేకపోయింది. జూన్ నెల అమ్మకాల గణాంకాలను పరిశీలిస్తే.. భారత వినియోగదారులు ఎస్‌యూవీ వాహనాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. టాప్-10 జాబితాలో పంచ్, నెక్సాన్, స్కార్పియో, ఫ్రాంక్స్, వెన్యూ వంటి ఐదు ఎస్‌యూవీలు చోటు దక్కించుకున్నాయి. అయితే ఎస్‌యూవీల హవా కొనసాగుతున్నప్పటికీ, డిజైర్ అత్యధికంగా అమ్ముడైన సెడాన్‌గా తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం.

# ఏటీఎఫ్ సబ్సిడీ.. మాకొద్దులే!

పశ్చిమాసియా ప్రభావంతో పెరుగుతున్న ఇంధన ధరల భారం నుంచి ఎయిర్‌లైన్స్‌కి ఊరట కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన ధరల స్థిరీకరణ పథకానికి ఆదరణ కరువైంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో దీన్ని ఉపయోగించుకోవడంపై విమానయాన సంస్థలేవీ ఆసక్తి చూపలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. వివరాల్లోకి వెళ్తే .. ప్రభుత్వం రూ. 10,000 కోట్లతో జెట్ ఫ్యూయల్ రేట్ల స్థిరీకరణ పథకాన్ని ప్రకటించింది. ఎయిర్‌లైన్స్ ఇందులో స్వచ్ఛందంగా చేరొచ్చు. దీని ప్రకారం మూడేళ్ల పాటు పన్నులు మొదలైనవన్నీ కలిపి లీటరుకు రూ. 115 రేటు (ఢిల్లీ ధర) చొప్పున చెల్లించి కొనుక్కునేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవాల్సి ఉంటుంది. సబ్సిడీపై విక్రయించడం వల్ల ఆయిల్ కంపెనీలకు నష్టాలేవైనా వాటిల్లితే ప్రభుత్వం దాన్ని భర్తీ చేస్తుంది. ఈ స్కీములో చేరని కంపెనీలు మార్కెట్ ధరలను చెల్లించి కొనుక్కోవాల్సి ఉంటుంది. పథకాన్ని ప్రకటించిన జూన్ 3 నాడు రేట్లు సుమారు రూ. 142 స్థాయిలో ఉండగా రూ. 115 రేటును ప్రతిపాదించారు. కానీ ప్రస్తుతం ఆ రెండింటి కన్నా ఏటీఎఫ్ ధర గణనీయంగా తగ్గి రూ. 110 స్థాయికి తగ్గింది. నిర్వహణ వ్యయాలు పెరిగిపోవడం, డాలరుతో



రూపాయి మారకం విలువ పడిపోవడం తదితర అంశాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీ విమానయాన సంస్థల పనితీరుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనున్నాయి. 2026--27లో ఎయిర్‌లైన్స్ నష్టాలు ఏకంగా రూ. 36,000--38,000 కోట్లకు పెరగనున్నాయి. రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడించింది. వాస్తవానికి 2027 ఆర్థిక సంవత్సరంలో నష్టాలు రూ. 11,000--12,000 కోట్లకు తగ్గుతాయని ముందుగా అంచనా వేసినప్పటికీ, ఆ తర్వాత పరిస్థితులు మారిపోయినట్లు వివరించింది.

# ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కీలక మార్పులు

## ఇకపై ఆ సేవలు కూడా 'ఉమంగ్' లోనే..!

జ్యూరిచ్ : ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తన సేవలను ఆధునికీకరించే ప్రక్రియలో భాగంగా ఇప్పుడు కీలక మార్పులు చేసింది. సిస్టమ్ అప్‌గ్రేడ్ తర్వాత సరికొత్త యూనిఫైడ్ మెంబర్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ మార్పులవల్ల పీఎఫ్ ఖాతాదారులకు వేగవంతమైన, మరింత సురక్షితమైన సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇప్పటివరకు ఈపీఎఫ్‌ఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న కొన్ని ముఖ్యమైన సేవలను ప్రభుత్వానికి చెందిన 'ఉమంగ్' యాప్‌కు బదిలీ చేసింది. ముఖ్యంగా యూనివర్సల్ అకౌంట్ నంబర్ (ఖాూచీ) యాక్టివేషన్, కొత్త యూఏఎన్ జనరేషన్ వంటివి ఇకపై ఉమంగ్ యాప్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. వీటికి ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేసింది. ఈ కొత్త మార్పులు, వాటి ప్రభావంపై పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి.

**ఉమంగ్ యాప్‌కు యూఏఎన్ సేవలు..**

ఈపీఎఫ్‌ఓ తీసుకొచ్చిన అతిపెద్ద మార్పుల్లో ఇది ప్రధానమైనది. ఖాతాదారుల గుర్తింపును మరింత పటిష్టంగా ధ్రువీకరించుకోవడానికి, సేవలను సురక్షితంగా మార్చడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై పీఎఫ్ సభ్యులు తమ యూఏఎన్‌ను యాక్టివేట్ చేసుకోవాలంటే ఈపీఎఫ్‌ఓ వెబ్‌సైట్‌లో సాధ్యంకాదు. దానికి బదులుగా కింది పద్ధతిని అనుసరించాలి. మొదటగా మీ స్మార్ట్‌ఫోన్‌లో ఉమంగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఓపెన్ చేయాలి. అందులో




ఈపీఎఫ్‌ఓ సర్వీసుల విభాగానికి వెళ్లాలి. అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత క్లిక్ చేయాలి. ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను పూర్తిచేసి, స్క్రీన్‌పై వచ్చే సూచనలను పాటించాలి. ఈ వెరిఫికేషన్ విజయవంతం కాగానే మీ యూఏఎన్ యాక్టివేట్ అవుతుంది.

**యూఏఎన్ లేని పాత సభ్యుల పరిస్థితి..!**

ఇప్పటికే పీఎఫ్ ఖాతా ఉండి యూఏఎన్ కేటాయించని సభ్యులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారు కూడా ఉమంగ్ యాప్ ద్వారా కొత్త యూఏఎన్‌ను పొందవచ్చు. ఈ ప్రక్రియలో భాగంగా వారు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించాలి. ఆ తర్వాత అవసరమైన సభ్యుల వివరాలను నమోదు చేసి, ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను పూర్తిచేయాలి. ఇలా జనరేట్ అయిన కొత్త యూఏఎన్‌ను వారి పాత పీఎఫ్ ఖాతాతో లింక్ చేస్తారు. దీనివల్ల పాత ఖాతాలోని బ్యాలెన్స్ కొత్త యూఏఎన్‌కు సురక్షితంగా బదిలీ అవుతుంది.

**మర్చిపోయిన యూఏఎన్‌ను పొందడం ఎలా..?**

కొత్తగా అప్‌గ్రేడ్ అయిన పోర్టల్‌లో యూఏఎన్‌ను మర్చిపోయిన వారు తిరిగి పొందే ప్రక్రియను ఈపీఎఫ్‌ఓ సులభతరం చేసింది. దీనికోసం సభ్యులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. గుర్తింపు లేదా చిరునామా రుజువు పత్రాన్ని అప్‌లోడ్ చేసి, మొబైల్‌కు వచ్చిన ఓటీపీని వెరిఫై చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక వారి యూఏఎన్ వివరాలు తెలుసుకోవచ్చు.

**డెత్ క్లెయిమ్‌ల సేవలో నో చేంజ్..**

యూఏఎన్‌కు సంబంధించిన కొన్ని సేవలు ఉమంగ్ యాప్‌కు మారినప్పటికీ, డెత్ క్లెయిమ్‌లను దాఖలు చేసే సదుపాయం మాత్రం పాత ఈపీఎఫ్‌ఓ పోర్టల్‌లోనే కొనసాగుతుంది. మరణించిన సభ్యుని నామినీలు లేదా లబ్ధిదారులు క్లెయిమ్ దాఖలు చేయడానికి ముందు కొన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్, రద్దు చేసిన చెక్కు లేదా పాస్‌బుక్ వంటి బ్యాంక్ ఖాతా రుజువు, సభ్యుని మరణ ధ్రువీకరణ పత్రం, అవసరమైతే లబ్ధిదారుని పుట్టిన తేదీ రుజువు వంటివి సమర్పించాల్సి ఉంటుంది. డాక్యుమెంట్లను పీడీఎఫ్ (పీడీఎఫ్) ఫార్మాట్‌లో, 2ఎంబీ పరిమితికి మించకుండా, ఫైల్ పేరులో స్పేస్‌లు లేకుండా అప్‌లోడ్ చేయాలని ఈపీఎఫ్‌ఓ స్పష్టం చేసింది.

## అర్ధ శతకాలతో మెరిసిన జురెల్, సరాన్ష్..

# స్వల్ప ఆధిక్యంలో భారత-ఏ..!

రెండో అనధికారిక టెస్టులో భారత ఏ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ సాయి సుదర్శన్(168), దేవ్‌దత్ పడిక్కల్(94)లు శతక భాగస్వామ్యంతో బలమైన పునాది వేయగా మిడిలార్డర్‌లో ధ్రువ్ జురెల్(53), సరన్ష్ జైన్(68 నాటౌట్) హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. మూడో రోజు ఆరంభంలోనే వికెట్లు తీసిన శ్రీలంక ఏ బౌలర్లను విసిగించిన ఈ ద్వయం స్కోర్ నాలుగొందలు దాటించింది. షేక్ రషీద్(45) కూడా నిలబడడతో ఆట ముగిసే సరికి ఇండియా ఏ 8 వికెట్ల నష్టానికి 541 రన్స్ కొట్టింది. శ్రీలంక పర్యటనలో భారత -ఏ జట్టు గర్వించదగ్గ ప్రదర్శన చేస్తోంది. రెండో అనధికారిక టెస్టు మ్యాచ్‌లోనూ బ్యాటర్లు రెచ్చిపోవడంతో ఐదొందలు కొట్టిన ఇండియా-ఏ స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. రెండో రోజు లంక ఏ బౌలర్లను బెంబేలెత్తిస్తూ వరసగా రెండో శతకం బాదిన ఓపెనర్ సాయి సుదర్శన్(168) మూడో రోజు దంచాడు. కానీ, దేవ్‌దత్ పడిక్కల్(94) ఓవర్‌నైట్ స్కోర్ వద్దే వెనుదిరిగి సెంచరీ చేజార్చుకున్నాడు. అనంతరం రుతురాజ్ గైక్వాడ్(13) రిటైర్డ్ హర్ట్‌వ్వగా.. ధ్రువ్ జురెల్(53) జతగా సాయి ఇన్నింగ్స్ నిర్మించాడు. జోరుమీదున్న సాయిని డిల్హాం సుదీరా బౌల్డ్ చేసి లంకకు ఉపశమనమిచ్చాడు. కానీ, ఆ తర్వాత సరాన్ష్ జైన్(68 నాటౌట్)తో క్రీజునంటుకున్న జురెల్ అర్ధ శతకంతో చెలరేగాడు. వీరిద్దరూ ఆతిథ్య బౌలర్లను కాచుకొని స్కోర్ నాలుగొందలు దాటించారు. కేశర నువంత(4-158) ధాటికి ఆఖర్లో వరసగా వికెట్లు పడినా.. షేక్ రషీద్(45), అకీబ్ నబీ(30)లు గొప్పగా ఆడారు. దాంతో, మూడో రోజు ఆట ముగిసే సరికి ఇండియా-ఏ 8 వికెట్ల నష్టానికి 541 పరుగులు చేసిన భారత్.. 171 రన్స్ ఆధిక్యంలో నిలిచింది.



**బ్రార్, జైన్ దెబ్బకు..**

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత -ఏ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఏను గొప్పగా కట్టి చేసింది. కెప్టెన్ సహన్ అరాచ్చిగా(127) శతకం బాదినా.. మిగతా బ్యాటర్లు తేలిపోయారు. గుర్నూర్ బ్రార్, సరాన్ష్ జైన్ నాలుగేసి వికెట్లు తీయగా.. లంక నాలుగ్గొందలలోపే పరిమితమైంది. బ్రార్, జైన్ ధాటికి ఆతిథ్య లంక 366 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో యశ్ ఠాకూర్ రెండు వికెట్లతో రాణించాడు.

### రంగారెడ్డిపై ఖమ్మం ఏసెస్ విజయం

తెలంగాణ టీ20 లీగ్ (టీజీ20)-2026లో ఖమ్మం ఏసెస్ రంగారెడ్డి రైజర్స్‌ను చిత్తు చేసింది. ఉప్పల్ వేదికగా శనివారం నాటి మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో రంగారెడ్డిపై విజయం సాధించింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో టాస్ గెలిచిన రంగారెడ్డి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో రంగారెడ్డి తొమ్మిది వికెట్ల నష్టానికి కేవలం 147 పరుగులు సాధించింది. ఓపెనర్లు ఆరోన్ జార్జ్ (4), అరవెల్లి అవినాశ్ రావు (12) విఫలం కాగా.. జ్ఞానప్రకాశ్ రెడ్డి (36), ఆదిత్య జవ్వాజి (43) జట్టును ఆదుకున్నారు. ఖమ్మం బౌలర్లలో కెప్టెన్ సీవీ మిలింద్ మూడు వికెట్లతో సత్తా చాటగా.. హర్షిత్ సాయి, వేద్ రెడ్డి తలా రెండు వికెట్లు దక్కించుకున్నారు. విద్యానంద రెడ్డి, షేక్ అజర్ చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ క్రమంలో నామమాత్రపు లక్ష్యంతో బరిలోకి దిగిన ఖమ్మం జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్లు వాఫీ కచ్చి (4), ప్రతీక్ రెడ్డి (17).. వన్‌డౌన్ బ్యాటర్ జీఎస్‌కే రెడ్డి (14) పూర్తిగా నిరాశపరిచారు. ఇలాంటి తరుణంలో కొడిమెల హిమతేజ, మికిల్ జైస్వాల్ మెరుపులు మెరిపించారు. హిమతేజ 28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 45 పరుగులు చేయగా.. మికిల్ 22 బంతుల్లో 30 పరుగులతో రాణించాడు. ఆఖర్లో సీవీ మిలింద్ 21 బంతుల్లో 29 పరుగులతో అజేయంగా నిలవగా.. సహేంద్ర మల్లు 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 17.1 ఓవర్లలో కేవలం ఐదు వికెట్లు నష్టపోయి 150 పరుగులు చేసిన ఖమ్మం.. రంగారెడ్డిని ఐదు వికెట్ల తేడాతో ఓడించింది.



## స్పోర్ట్స్

### శాంసన్ ఔట్..
### డెబ్యూ క్యాప్ అందుకున్న వైభవ్..!



భారత క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ కల నిజమైంది. ఐపీఎల్- 19తో విధ్వంసక ఆటతో జాతీయ జట్టుకు ఎంపికైన ఈ చిచ్చరపిడుగు అంతర్జాతీయ అరంగేట్రానికి వేళైంది. ఇంగ్లండ్ పర్యటనతో అతడు టీమిండియా తరఫున టీ20లో అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్నాడు. మాంచెస్టర్‌లో రెండో టీ20 టాస్‌కు ముందు తిలక్ వర్మ అతడికి డెబ్యూట్ క్యాప్ అందించాడు. అనంతరం ఓపెనర్ అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లు వైభవ్‌కు అభినందనలు తెలిపారు. అభిమానుల ఎదురుచూపులు ఫలించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. మాంచెస్టర్‌లో ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో అతడు డెబ్యూ క్యాప్ అందుకున్నాడు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తాము ఒక మార్పుతో ఆడుతున్నామని చెప్పిన అయ్యర్.. సంజూ శాంసన్ స్థానంలో వైభవ్ సూర్యవంశీని ఆడిస్తున్నామని పేర్కొన్నాడు. భారత తుది జట్టు : వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), తిలక్ వర్మ, శివం దూబే, హర్షిత్ రానా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి.

**ఇంగ్లండ్ తుది జట్టు**

ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్(వికెట్ కీపర్), హ్యారీ బ్రూక్(కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బ్యాంటన్, సామ్ కరన్, విల్ జాక్స్, లియాం డాసన్, ఆదిల్ రషీద్, ఆర్చర్, జోష్ టంగ్.



## వెంకీ-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ మలయాళ రీమేక్ కాదు.. రూమర్లకు చెక్ పెట్టిన కీర్తి సురేష్!

విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తాజా మల్టీస్టారర్ చిత్రంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతన్న సంగతి తెలిసిందే. పృథ్వీరాజ్ సుకుమారన్, బేసిల్ జోసెఫ్ నటించిన మలయాళ సూపర్ హిట్ కామెడీ చిత్రం 'గురువాయూర్ అంబలనాడైల్'కు ఇది రీమేక్ అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ రూమర్స్‌పై స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ స్పందించి గట్టి క్లారిటీ ఇచ్చారు. ఈ రూమర్లన్నీ ముమ్మాటికీ వాస్తవ దూరం అని తేల్చి చెబుతూ, ఇది ఏ సినిమాకూ రీమేక్ కాదని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి తన సొంత శైలిలో రాసుకున్న పక్కా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో, హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తూ, సురేష్ ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో వెంకటేష్ సరసన కీర్తి సురేష్ నటిస్తుండగా, కళ్యాణ్ రామ్ జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 2027 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా రీమేక్ కాదని, స్ట్రెయిట్ ఒరిజినల్ కథేనని కన్ఫర్మ్ కావడంతో అటు విక్టరీ వెంకటేష్, ఇటు నందమూరి కళ్యాణ్ రామ్ అభిమానులు ఫుల్ హ్యాపీగా ఉన్నారు.



## 'నాగబంధం'లో అసలైన సర్‌ప్రైజ్ విలన్.. అబ్దాలీగా రిషబ్ సాహ్నీ నటనకు ప్రేక్షకుల ఫిదా!


యంగ్ హీరో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో, దర్శకుడు అభిషేక్ నామా తెరకెక్కించిన డివైన్ మైథలాజికల్ థ్రిల్లర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' జూలై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సనాతన ధర్మం, పురాతన ఆలయాల రహస్యాలు, భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్స్‌తో పాటు విలన్ పాత్రలో నటించిన రిషబ్ సాహ్నీ నటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమాలో 'అబ్దాలీ' పాత్రలో కనిపించిన రిషబ్ సాహ్నీ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాడు. ప్రతి సన్నివేశంలోనూ తన కళ్లలో కనిపించే తీవ్రత, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీతో ఒక భయానక ప్రతినాయకుడిగా ఆకట్టుకున్నాడు. తెరపై ఆయన కనిపించిన ప్రతిసారీ కథలో ఉత్కంఠ మరింత పెరిగిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియాలో కూడా రిషబ్ నటనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అబ్దాలీ ఎంట్రీతో థియేటర్‌లో వాతావరణమే మారిపోయింది , హీరోతో సమానంగా విలన్ పాత్రకు బలం తీసుకొచ్చాడు , రిషబ్ సాహ్నీ కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'నాగబంధం' కథ శ్రీరంగపురంలోని ఓ పురాతన ఆలయాన్ని కేంద్రంగా సాగుతుంది. అక్కడ దాగి ఉన్న బ్రహ్మకమలం, మహాశక్తివంతమైన 'నాగబంధం' గ్రంథాన్ని సొంతం చేసుకుని అమరత్వం పొందాలని ప్రయత్నించే దుష్టశక్తుల కుట్ర చుట్టూ కథ తిరుగుతుంది. ఈ ప్రమాదాన్ని అడ్డుకునేందుకు రంగంలోకి దిగిన యువకుడు 'రుద్ర' చేసే సాహసయాత్ర ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని అందిస్తుంది. పురాణ గాథలు, ఆలయ రహస్యాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను సమన్వయం చేస్తూ దర్శకుడు అభిషేక్ నామా సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించారు. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి.

## 'ది ప్యారడైజ్' కోసం నాని భారీ త్యాగం.. రెండు క్రేజీ సినిమాలకు నో చెప్పిన నేచురల్ స్టార్!



నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నాని 'జడల్' అనే పూర్తి స్థాయి మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయనకు జోడీగా కయాదు లోహర్ 'సుబ్బలక్ష్మి' పాత్రలో నటిస్తోంది. విలక్షణ నటుడు మోహన్ బాబు ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించనుండగా, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, జీకే విష్ణు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొదట ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో విడుదల తేదీ సెప్టెంబర్ 25కు మారే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు పలు అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'ది ప్యారడైజ్'పై పూర్తి దృష్టి పెట్టిన నాని, ఇతర సినిమాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. షూటింగ్ ఆలస్యం కావడం వల్ల ఆయన రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చినట్లు సమాచారం. మొదటిది, 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్ సిద్ధం చేసిన కొత్త సినిమా. కథ నచ్చినా డేట్స్ అందుబాటులో లేకపోవడంతో, ఆ ప్రాజెక్ట్‌ను వేరే హీరోతో ముందుకు తీసుకెళ్లాలని నాని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ కథ విజయ్ దేవరకొండ వద్దకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక రెండోది, 'జై భీమ్' దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందించాలనుకున్న చిత్రం. కథపై నానికి మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఈ కాంబినేషన్ కార్యరూపం దాల్చలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జ్ఞానవేల్ హీరో సూర్యతో తన తదుపరి చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'ది ప్యారడైజ్' పూర్తైన తర్వాత దర్శకుడు సుజీత్‌తో కలిసి 'బ్లడీ రోమియో' అనే సినిమా చేయాలని నాని భావిస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయితే సుజీత్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్తో 'ఓజీ-2' ప్రాజెక్ట్‌పైనా దృష్టి పెట్టడంతో, నాని-సుజీత్ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## పెద్ది ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్.. రామ్ చరణ్ బ్లాక్‌బస్టర్ డిజిటల్ స్ట్రీమింగ్ ఎప్పటి నుండి అంటే..!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. గ్రామీణ క్రీడల నేపథ్యంతో రూపొందిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. థియేటర్లలో సూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. 'పెద్ది' ఓటీటీ విడుదల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అభిమానులకు మేకర్స్ శుభవార్త చెప్పారు. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ తేదీని అధికారికంగా ప్రకటించింది. జూలై 9 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఒకేసారి స్ట్రీమింగ్ చేయనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది. దీంతో థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇంట్లోనే ఈ చిత్రాన్ని ఆస్వాదించే అవకాశం దక్కనుంది. విడుదలైన తొలి రోజు నుంచే 'పెద్ది'కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామీణ నేపథ్యంలో స్పోర్ట్స్, ఎమోషన్, ఫ్యామిలీ డ్రామా అంశాలను సమతుల్యంగా మిళితం చేసిన బుచ్చిబాబు కథనం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, పాత్రలోని తీవ్రత, భావోద్వేగ సన్నివేశాలు సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి ఈ చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో మరో భారీ విజయంగా నిలిచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటించి తన నటనతో ప్రశంసలు అందుకుంది. అలాగే దివ్యేందు, బొమన్ ఇరానీ, జగపతిబాబు, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో మెప్పించారు. ప్రతి పాత్ర కథకు బలం చేకూర్చేలా దర్శకుడు తీర్చిదిద్దిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు, ఇషాన్ సక్సేనా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అత్యున్నత నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్స్, సంగీతం, ఎమోషనల్ కథనం కలిసి 'పెద్ది'ని ఈ ఏడాది అతిపెద్ద విజయాల్లో ఒకటిగా నిలబెట్టాయి. థియేటర్లలో ఘనవిజయం సాధించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో కూడా అదే స్థాయి ఆదరణ దక్కించుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది.



## ప్రెగ్నెన్సీలోనూ ఫుల్ బిజీగా సమంత.. కొత్త టాక్ షోతో ఓటీటీలో సందడి చేయనున్న స్టార్ హీరోయిన్?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత జీవితంలో 2026 సంవత్సరం ఎంతో ప్రత్యేకంగా మారింది. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వరుస సంతోషాలను ఆస్వాదిస్తున్న ఆమె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదించేందుకు సిద్ధమవుతోంది. గతేడాది డిసెంబర్‌లో దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్న సమంత, ఈ ఏడాది విడుదలైన 'మా ఇంటి బంగారం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకుంది. అదే సమయంలో ఆమె గర్భవతి అనే శుభవార్త కూడా అభిమానులతో పంచుకుంది. ప్రెగ్నెన్సీ కారణంగా సమంత కొంతకాలం పూర్తిగా విశ్రాంతి తీసుకుంటారని అభిమానులు భావించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం ఆమె మరో కొత్త ప్రాజెక్ట్‌తో ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సమంత మరోసారి హోస్ట్‌గా మారనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రముఖ ఓటీటీ వేదిక కోసం చేసిన 'సామ్ జామ్' టాక్ షో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సినీ ప్రముఖులతో సమంత జరిపిన ఆసక్తికర సంభాషణలు ఆ షోకు మంచి ఆదరణ తీసుకొచ్చాయి. ఇప్పుడు ప్రముఖ ఓటీటీ సంస్థ సోనీలివ్ తమిళ్ కోసం సమంత ఓ ప్రత్యేక టాక్ షో చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా సోనీలివ్ తమిళ్ తమ సోషల్ మీడియా ఖాతాలో "సమంతతో కలిసి ఓ స్పెషల్ ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నాం. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం" అంటూ చేసిన పోస్ట్‌ను సమంత కూడా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది. వీశీజఅవం ఈ టాక్ షో ప్రధానంగా తమిళ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందనున్నట్లు సమాచారం. ఇందులో సమంత తమిళంతో పాటు ఇంగ్లీష్‌లో కూడా సెలబ్రిటీలతో సరదాగా ముచ్చటించనున్నట్లు తెలుస్తోంది. ఆమె హోస్టింగ్ స్టైల్‌కు ఇప్పటికే మంచి గుర్తింపు ఉండటంతో, ఈ కొత్త షోపై కూడా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం సమంత గర్భవతిగా ఉండటంతో భారీ యాక్షన్ సన్నివేశాలు, డ్యాన్స్‌లు లేదా దీర్ఘకాలిక షూటింగ్‌లకు దూరంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎక్కువ శారీరక శ్రమ అవసరం లేని టాక్ షో చేయడం ఆమెకు అనుకూలంగా ఉంటుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. టాక్ షో ఫార్మాట్‌లో ఎక్కువగా కూర్చుని సంభాషణలు సాగుతాయి కాబట్టి, ప్రెగ్నెన్సీ సమయంలో కూడా ఈ తరహా ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అయితే ఈ టాక్ షో ఎప్పుడు ప్రారంభమవుతుందనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక సమాచారం వెలువడలేదు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,